వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 16 అక్టోబర్ 2022

## టాస్క్‌ఫోర్స్ ఎర్రచందనం స్మగర్లపై టాస్క్‌ఫోర్స్ దాడులు

### దుంగలను వదిలి పరార్ - ఒకరు అరెస్ట్ - 40 లక్షలు విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం



**రాజంపేట అర్బన్, అక్టోబరు 15 ప్రభాతవార్త**

రాజంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలో వేర్వేరు ప్రాంతాల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కూంబింగ్ నిర్వహించారు. పోలీసు బలగాలను చూసి స్మగ్లర్లు పరారయ్యారు. అందులో ఒకరిని అదుపులోకి తీసుకొని 40 లక్షలు విలువ చేసే ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొన్నట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్పి మేడా సుందర్‌రావు తెలిపారు. శానిపాయి రేంజిలోని నూకనపల్లె పెద్దకోన వద్ద టాస్క్‌ఫోర్స్ సిబ్బంది కూంబింగ్ చేస్తుండగా ఎర్రచందనం దుంగలను మోసుకొని వెళుతూ కనిపించారు. సిబ్బంది వెళ్లేలోపే దుంగలను పడేసి పరారయ్యారు. ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన పొన్నుస్వామి టాస్క్‌ఫోర్స్ దళాలకు చిక్కినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో 21 ఎర్రచందనం దుంగలు లభించాయి. అలాగే రోళ్లమడుగు చిన్నకోన తలగడ అటవీప్రాంతంలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నవారిపై దాడి చేయడంతో 10 దుంగలు దొరికినట్లు తెలుసో ంది.

## నాడునేడు పనుల కోసం రూ.1.25కోట్లు పనులు ప్రారంభం



ప్రారంభోత్సవ కార్యక్రమాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల ప్రభాకరరెడ్డి

**పీలేరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:**

నాడు-నేడు రెండవ విడతలో స్థానిక జూనియర్ కళాశాలలో వివిధ రకాల అభివృద్ధి పనుల కోసం మంజూరైన రూ.1.25కోట్లు పనులు ప్రారంభించడానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర రెడ్డి స్వీకారం చుట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులని పిల్లల భవిష్యత్తుకోసం బంగారు జీవితాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి నాడునేడు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని దానిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ హరీష్‌రెడ్డి, సర్పంచ్ అబీబ్‌బాషా, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పర్తి మెగా ఇండస్ట్రీయల్ హబ్‌కు బ్రహ్మసాగర్ రిజర్వాయర్ నుంచి నీరు

### మైదుకూరు నుంచి కొప్పర్తికి భారీ పైపులైను

### రూ.112 కోట్లతో టెండర్లు పిలిచిన ఎపిఐఐసి

### 0.600 టిఎంసిల నీరు మళ్లింపుకు నిర్ణయం

### సోమశిల వెనుకజలాల పథకం అటకెక్కినట్లే



పొప్పర్తి పారిశ్రామికవాడ, మైదుకూరు నుంచి కొప్పర్తి పారిశ్రామికవాడకు ఏర్పాటు చేయనున్న భారీ పైపులైను

**రాజంపేట అర్బన్, అక్టోబరు 15 ప్రభాతవార్త**

రాయలసీమలోనే అతి పెద్ద ఇండస్ట్రీయల్ హబ్ ఏర్పాటు చేయనున్న కడప కొప్పర్తి పారిశ్రామికవాడ లోని పరిశ్రమలకు నీరు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం బ్రహ్మసాగర్ రిజర్వాయర్ నుంచి నీరు మళ్లించాలని నిర్ణయించింది. వైఎస్ హయాంలో కొప్ప ర్తితో పాటు అనంతపురం జిల్లాలోని లేపాక్షి పారిశ్రా మికవాడ వరకు పరిశ్రమలకు సోమశిల వెనుకజలాలు మళ్లించేందుకు నిర్దేశించిన పథకం దాదాపు అటకెక్కి నట్లే. ఒంటిమిట్ట మండలం కోటపాడుకు సమీపంలో నుంచి సోమశిల వెనుకజలాలు మళ్లించాలని పనులు కూడ గతంలో ప్రారంభించారు. పైపులు కూడ తరలించారు. వైఎస్ మరణం తరువాత ఈ పథకం అట కెక్కింది. తాజాగా జగన్ హయాంలో ఎపిఐఐసి అధి కారులు జలవనరులశాఖ అధికారులతో ఉన్నతస్థాయి చర్చల అనంతరం సోమశిల వెనుకజలాల లభ్యత తక్కువనే నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు ఎపిఐఐసి అధికారులు కొప్పర్తికి బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి 0.600 టిఎంసిల నీటిని మళ్లించేందుకు సమ గ్ర ప్రాజెక్టు రిపోర్టు(డిపిఆర్) పిలిచారు. డిపిఆర్‌లో కూడ బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచే నీరు మళ్లించేందుకు ఫీజుబులిటి ఉండడంతో దానివైపే మొగ్గు చూపారు. దీనికి కారణం ఇప్పటికే బ్రహ్మంసాగర్ రిజ ర్వాయర్ నుంచి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్‌టిటిపి)కి భారీ పైపులైను అందుబాటులో ఉంది. ఆర్‌టిటిపి అవసరాలకు బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ నుంచి నీరు సరఫరా చేసేందుకు ఎలాంటి ఇబ్బంది లేకపోవడంతో కొప్పర్తి పారిశ్రామికవాడకు కూడ పైపు లైను ద్వారా నీటి సరఫరా ఉత్తమమని భావించారు. మైదుకూరు మీదుగా బ్రహ్మంసాగర్ నుంచి ఆర్‌టిటిపి కి పైపులైను ఉంది. అందువల్ల మైదుకూరు నుంచి కొప్పర్తి పారిశ్రామికవాడకు సుమారు 30 కిలోమీటర్ల పైపులైను ఏర్పాటు చేయటం ద్వారా పరిశ్రమలకు ఎ లాంటి ఇబ్బంది లేకుండా నీటి అవసరాలను తీర్చవచ్చు. అందుకే మైదుకూరు నుంచి కడప కొప్పర్తికి 800ఎంఎం డయా పైపులైను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. 112.95 కోట్లతో అంచనాలు రూపొందించారు. గతనెలలో ఎపిఐఐసి టెండర్లు కూడ పిలిచింది. ఒక నిర్మాణ సంస్థ మాత్రమే టెండర్లలో పాల్గొంది. దీంతో ప్రభుత్వం మరలా టెండర్లు పిలిచేందుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఎపిఐఐసి రెండోసారి టెండర్లను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ ప్రకటించింది. ఇంజనీరింగ్ చీఫ్ ఈ మేరకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో టెండర్ల ప్రక్రియను టెండర్‌బిడ్‌ను ప్రకటించారు. ఈనెల 28న టెండర్లలో పాల్గొనేందుకు చివరి గడువుగా నిర్ణయించారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల వ్యయంతో కొప్పర్తి పారిశ్రామికవాడలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. నీరు సమకూర్చే పనులు త్వరగా పూర్తయినట్లయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ రాష్ట్రానికే తలమానికం కానుంది.

# నిబంధనలు ఆర్టీసికి వర్తించవా..!

### - ద్వారాలకు ఏది రక్షణ - పుట్‌పాత్‌పై వ్రేలాడుతూ ప్రయాణం

### - జారిపడితే అంతే సంగతి...



బస్సులోని పుట్‌పాత్‌లపై వేలాడుతూ ప్రయాణిస్తున్న దృశ్యం

**పీలేరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**

ప్రైవేటు వాహనాలు ఎక్కకండి ప్రమాదాలు కొని తెచ్చుకోకండి.. ఆర్టీసి ప్రయాణం సురక్షితం..శుభప్రదం... సుఖవంతమైన ప్రయాణానికి సురక్షితమైన మార్గం ఆర్టీసి అధికారులు చెపుతున్న మాటలవి.. అయితే ఆ మాటలు వినడానికి ఇంపుగా ఉన్నా అవి ఆచరణలోకి వచ్చేసరికి ఎంత వరకు పాటించుతున్నారో అన్న విషయాన్ని స్తానిక అధికారుల నుంచి ఉన్నతాధికారుల వరకు ఒక్కసారి పరిశీలించుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు. ఆర్టీసిలో దూరపు ప్రయాణానికి ఒకింత సక్రమంగానే ఉన్నా లోకల్ ప్రయాణానికి మాత్రం ప్రకటనలకు విరుద్దంగా ఉంటున్నాయని పలువురు ప్రయాణీకులు చెబుతున్నారు. ప్రయానీకుల ఇబ్బందులు పట్టించుకోకపోవటం, సకాలంలో సర్వీసులు రాకపోవటంతోనే ప్రైవేటు వాహనాల వల్ల ఇబ్బందులు ఉన్నా పనులు తొందర నిమిత్తం ప్రయాణించక తప్పడం లేదని చెప్పవచ్చు. ప్రైవేటు వాహనాల్లో అధిక ప్రయాణీకులు ఉంటే ఎక్కడపడితే అక్కడ చెకింగ్‌ల పేరుతో ఆపే ఆర్టీఐ, పోలీసు అధికారులు అధిక లోడుతో వెళ్ళే బస్సులను ఎందుకు ఆపరన్న విమర్శలు ఉన్నాయి. వాటిల్లో ప్రయాణించే ప్రయాణీకుల ఇబ్బందులు వారికి పట్టవా అంటూ చెప్పుకొంటున్నారు. ఒక బస్సుకు గరిష్టంగా 54సీట్లు ఉంటాయి. ఇందులో డబుల్ డోర్ ఉంటే ఒక సీటు, అదనపు డ్రైవరుకు ఒక సీటు, కండెక్టర్‌కు ఒక సీటు పోగా మిగిలిన సీట్లు 49మంది మాత్రమే ప్రతి బస్సులో ప్రయాణీకులు ప్రయాణించే సామర్థ్యం. అయితే ఒక్కొక్క బస్సులో పరిమితికి మించి 49మందికి బదులు 70మంది వరకు ప్రయాణిస్తుంటే ఎందుకు ఆ బస్సులనూ ఆపి అధికారులు అడగడం లేదని ప్రయాణీకులు అంటున్నారు. పీలేరు-చిత్తూరు, పీలేరు-మల్లెల, పీలేరు-కలకడ రూట్లల్లో అధికంగా ఇలా జరుగుతోంది. ఇందులో ప్రధాన సమస్య డబుల్ డోర్. బస్సు పూర్తిగా నిండి ప్రయాణీకులు నుంచోని ఉంటే వారికి భద్రత ఎక్కడ ఉంటుంది. ఎవరైనా ప్రయాణంలో కాలుజారితే వారి పరిస్థితి ఏమిటి. దీని మీద అధికారులు ఎందుకు శ్రద్ద చూపరు. ప్రయాణీకుల భద్రతే ప్రధానం అనే అధికారులకు ఇది తెలియదా అని ప్రశ్నించుకొంటున్నారు. మరి కొన్ని బస్సుల ద్వారాలకు తలుపులు లేవు ఇలాంటివి గుర్తించి తలుపులు ఏర్పాటుచేసి ప్రయాణీకుల భద్రత చూపాలంటున్నారు. టిక్కెట్టు కొనుకొని బస్సు ఎక్కితే సీటు ఉండదు. డబ్బులు చెల్లించి కిలోమీటర్ల మేర నుంచోని ప్రయాణించలేకనే ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటివి దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు, ఉన్నతాధికారులు స్పందించి ప్రదాన గేట్ల వద్ద తలుపులను లేనివాటికి ఏర్పాటు చేసి తరువాత ప్రయాణీకుల సామర్థ్యానికి తగిన విధంగా సర్వీసులు ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## ప్రపంచంలో మహిళల హక్కులకు పుట్టినిల్లు భారత్

### చట్టాలను అమలుపరిస్తే తిరుగులేదు : సిఐడి ఎస్‌పి కెజివి సరిత



అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో మాట్లాడుతున్న సిఐడి ఎస్‌పి కెజివి సరిత, హాజరైన విద్యార్థులు

**రాజంపేట అర్బన్, అక్టోబరు 15 ప్రభాతవార్త**

ప్రపంచ దేశాల్లోనే మహిళల హక్కులకు పుట్టినిల్లు భారతదేశమని, అయితే ఈ చట్టాల అమలు చేయడం ద్వారా మహిళకు సంపూర్ణ భద్రత కల్పించడం సాధ్యమైతే తిరుగులేదని ఎపి సిఐడి ఉమెన్ ప్రొడక్షన్‌సెల్ ఎస్‌పి కెజివి సరిత అన్నారు. శనివారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో సమాజంలో స్త్రీ పాత్ర అనే సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళా సాధికారితకు ఎప్పుడో దేశంలో చట్టాలు ఏర్పడ్డాయన్నారు. మహాత్మా జ్యోతి బాపూలే 1848లోనే మహిళల కోసం పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. అప్పట్లో సమాజంలో మహిళలకు చదువు అవసరం లేదని ఎన్నో అడ్డంకులు సృష్టించారని పేర్కొన్నారు. అయితే ఆయన సతీమణి సావిత్రిబాయి అదే పాఠశాలలో పనిచేసి మహిళల హక్కులు, చట్టాల కోసం నడుం బిగించి అనేక పోరాటాలు చేశారన్నారు. ఆమె పోరాటాల ఫలితమే నేడు మహిళలు ఫలితాలు అనుభవిస్తున్నారన్నారు. మనదేశంలో మహిళల కోసం ఉన్న చట్టాలు ఇతర దేశాల్లో కూడా లేవన్నారు. ఈ చట్టాలన్ని అమలు కావాలంటే ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటిఎస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, పిజి కళాశాల ప్రిన్సిపల్ సమతానాయుడు, ప్రోగ్రాం అధికారిని ఎన్ఆర్ గౌతమి, డాక్టర్ ఎం.సుబ్బారావు, 1700 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నమాచార్య విద్యా సంస్థల యాజమాన్యం ఎస్‌పి సరితను ఘనంగా సన్మానించారు.

## సంక్షేమ పథకాలుతోనే పేదల అభ్యున్నతి : ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**చిన్నమండెం, అక్టోబర్ 15ప్రభాతవార్త:**

సంక్షేమ పథకాలతోనే పేదలు అభ్యున్నతి చెందారని వైఎస్సార్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం-2వ సచివాలయ పరిధిలోని మఠం, చినర్సుపల్లె, హరిజనవాడ, సాయి నగర్‌లలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత మఠం లోని పీరయ్య స్వామి సమాధిని శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు దర్శించి ప్రత్యేక పూజలు గావించారు. పల్లెలోని ప్రతి ఇంటి గడపకు శ్రీకాంత్‌రెడ్డి వెళ్లి ప్రజలను అప్యాయంగా పలుకరిస్తూ సమస్యలుపై ఆరా తీస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందడం లేదని దృష్టికి తీసుకొచ్చిన వారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ అర్హతే ఆధారంగా జగన్ పాలనలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సమస్యల పరిష్కారానికి శ్రీకాంత్‌రెడ్డి ప్రజలతో మమేకమయ్యారు. మఠం రహదారి నిర్మాణాలకు చర్యలు చేపడతామన్నారు. చినర్సుపల్లెలో డ్రైనేజిల నిర్మాణాలకు, పాఠశాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మరోచోటికి బదలాయింపు చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ దేవరింటి పుల్లమ్మ, హాబీబుల్లా ఖాన్, ఎంపిటిసిలు ఏజాస్ అలీఖాన్, రమేష్, వెంకటప్పనాయుడు, సర్పంచ్‌లు, జగన్నాధ రెడ్డి, నజీర్ అహ్మద్, దేవట్ల నజీర్ బాషా, కళ్ళు రమణ, వైసిపి నాయకులు దేవరింటి సిద్దయ్య, దామోధర్, నరసింహులు, మఠం ప్రసాద్, డీలర్ నరసింహులు, దివాకర్, ధనుంజయ్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటరీలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ యాప్ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాడు అరెస్ట్



**కడప క్రైం, అక్టోబరు 15, ప్రభాతవార్త:**

లోన్ యాప్ మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాడిని సి.కె.దిన్నె పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక పోలీసు కాన్ఫరెన్సు హాలులో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. సి.కె.దిన్నె మండలం, ఎర్రమాచుపల్లె గ్రామంలో నివాసం ఉంటూ దేవేంద్ర సిమెంట్స్ నందు మార్కెటింగ్ మేనేజర్‌గా పని చేస్తున్న బండి సాయికుమార్‌రెడ్డి అనే వ్యక్తి ఈ సంవత్సరం జనవరిలో రుపీస్ క్యాష్, రుపీస్ లోన్ అనే ఆండ్రాయిడ్ యాప్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో తన ఫోన్ నెంబరు, ఆధార్, పాన్ కార్డు ఆధారం రూ.95వేలు అప్పు కావాలని దరఖాస్తు చేయగా అందులో కంపెనీ నిబంధనల మేరకు ఫిర్యాదుకి రూ.65వేలు మాత్రమే అకౌంట్‌లో క్రెడిట్ అయిందన్నారు. అయితే ఫిర్యాది 52 సార్లు ఈఎంఐల ద్వారా రూ.3,71,952 కంపెనీ వారికి చెల్లించడం జరిగిందని అయితే ఇంకా రూ.99 వేలు చెల్లించాల్సి ఉందని బెదిరింపులకు పాల్పడడంతో అతను ఏప్రిల్ 19, 2022వ తేదీన సి.కె.దిన్నె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసు విచారణ చేస్తూ లోన్ యాప్‌ల ద్వారా మోస్తున్న ప్రధాన ముద్దాయిలకు సహకరిస్తూ వివిధ పేర్లతో, వివిధ బ్యాంకుల్లో అకౌంట్లు ఓపెన్ చేస్తూ ఆ అకౌంట్ల వివరాలు ముద్దాయిలకు చేరవేస్తూ అందుకు ప్రతిఫలంగా లక్షల రూపాయలు కమీషన్ తీసుకుంటున్న ముద్దాయి లింగుట్ల రంగనాథ్ వాంగ్మూలం మేరకు ఈ కేసులో ముఖ్యమైన ముద్దాయి సుతారపు సాయికుమార్ మరియు అతని అనుచరులను ఈనెల 4వ తేదీన అరెస్టు చేయడం జరిగింది. ముద్దాయి సాయికుమార్‌ను ఇతడు తనకు ఈ కేసులో ప్రధాన సూత్రదారులైన తమిళనాడుకు చెందిన అన్బు, రాజస్థాన్‌కు చెందిన జాన్ యాదవ్‌తో కలిసి యాప్‌ల ద్వారా చేస్తున్న మోసాలను బాధితులను బ్లాక్‌మెయిల్ చేసి వారి నుంచి తాను లైసెన్స్ లేకుండా హైదరాబాదు నగరంలో ఎల్‌టీడీ కంపెనీలో బాధితుల నుంచి అమౌంట్ తీసుకొని వివిధ బ్యాంకులకు లావాదేవీలు జరిపినట్లు తేలిందన్నారు. ఈ మేరకు జాన్ యాదవ్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముద్దాయిని అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు.

## ట్రిపుల్‌ఐటీలో ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ




**వేంపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త :**

ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్‌కె వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల్లో ప్రవేశానికి సంబంధించిన అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహిస్తున్న అడ్మిషన్ల కౌన్సెలింగ్‌కు శనివారం 566మంది విద్యార్థులను పిలవగా 496మంది హాజరై అడ్మిషన్లు పూర్తి చేశారు. మిగిలిన ఖాళీ సీట్లకు రెండో విడత కౌన్సెలింగ్‌లో పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. అంతేకాకుండా ఆర్‌కె వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీల క్యాంపస్‌లకు సంబంధించి తరగతులను ఆర్‌కె వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో నిర్వహించనున్నట్లు డైరెక్టరు సంధ్యారాణి పేర్కొన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియ విజయవంతం చేయడంలో కృషిచేసిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ గంగిరెడ్డి, పరిపాలనాధికారి జిలాని, అకడమిక్ డీన్ రత్నకుమారి, అసోసియేట్ డీన్ రోజర్‌బిన్ని, భానుమూర్తి, చంద్రారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దారుణ హత్య

### పోలీసు అదుపులో నిందితులు




మృతిచెందిన దివిటి మోహన్,మోహన్ (ఫైల్‌పోటో)

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలోని శాంతి నగర్‌లో నివాసముంటున్న మైసూర్‌వారిపల్లె మాజీ సర్పంచ్ దివిటి మోహన్ (50)ను శనివారం 11 గంటల సమయంలో ఒక యువకుడు అత్యంత దారుణంగా హత్య చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. అదే సందర్భంలో మృతుడి బంధువులు, భార్య హుటాహుటిన గాయాలతో ఉన్న మోహన్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మోహన్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే మృతుడి హత్యా సంఘటనపై సంబంధిత వివరాలను పోలీసులు ఆరాతీశారు. మృతుడికి హత్య చేసిన యువకుడికి గత కొంత కాలంగా మనస్పర్థలు ఉండేవని హత్య చేసిన యువకుడు ఇటీవలె తెలుగుదేశం పార్టీలోకి వచ్చాడని శాంతి నగర్‌లో మృతుడు, హత్యచేసిన యువకుడు చిన్నగా మాటలతో దూషించుకొన్నట్లు వారు తెలిపారు. ఏదిఏమైనప్పటికి మృతుడికి, హత్య చేసిన యువకుడికి వివాదమా లేక అంతర్గత వ్యవహారమా అన్న కోనంలో విచారన చేపడుతున్నట్లు సి.ఐ. విశ్వనాథ రెడ్డి తెలిపారు. మృతుడికి భార్య (అంగన్‌వాడి కార్యకర్త) ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని రాజంపేటకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జగన్ ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా



**కడప, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులని, పేద బడుగు బాలహీన వర్గాల ప్రజల ఇంటి ముందుకే సంక్షేమ పథకాలను అందిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. శనివారం నగరంలోని 37వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ సమ్మెట వాణి, ఇంఛార్జి సమ్మెట బసవరాజు ఆధ్వర్యంలో అల్మాస్ పేట-1వ సచివాలయం పరిధిలోని అల్మాస్ పేటలోని గూడూరు హరిజన వాడ, వక్కలపేట తదితర పలు ప్రాంతాలలో పర్యటన. 49 వ రోజు న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి.. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్‌లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు 37వ డివిజన్ కార్పొరేటర్ సమ్మెట వాణి, ఇంఛార్జి సమ్మెట బసవరాజు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, వైకాపా నాయకులు, నాయకురాళ్ళు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవన నిర్మాణాలకు ఇసుక సమస్య రాకూడదు

### జిల్లాలో కొత్త ఇసుక రీచ్‌లు గుర్తించాలి

### జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు ఇసుక తరలించరాదు : కలెక్టర్ గిరీషా పి.ఎస్



**రాయచోటి, అక్టోబర్ 15 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రియారిటి భవన నిర్మాణాలకు ఇసుక సమస్య తలెత్తకుండా చూడాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ గిరీష పిఎస్ కలెక్టరేట్ లోని తమ ఛాంబర్‌లో జిల్లా స్థాయి శాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు, ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. భవన నిర్మాణాలకు సంబంధించి ఇసుక చాలా అవసరం ఉంటుందన్నారు. జిల్లాలోని తంబళ్లపల్లె, మదనపల్లె ప్రాంతాలలో ఎక్కువగా జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఇక్కడ ఇసుక సమస్య లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. జిల్లాలో కొత్త ఇసుక రీచ్ లు ఏర్పాటు చేసేందుకు మైన్స్ అధికారులు, సంబంధిత లైన్ డిపార్ట్ మెంట్ లతో కలిసి ఇసుక రీచ్ లు గుర్తించి వచ్చే బుధవారం లోపల తమకు రిపోర్టు పంపాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం బాలరాజుపల్లె, మందరం, గుంటువీరన్నపల్లె, గుండ్లూరు, మాధవరాంపల్లి, కుమ్మరునిపల్లె, కోమంతరాజపురం, నారాయణనెల్లూరు, శేషమాంబ పురం, మట్లి, గొర్లముడివీడు, సొమ్మవరం, జిల్లెలమంద, వీరబల్లి ఈ 14 ఇసుక రీచ్ ల నందు 482552 క్యూబిక్ మీటర్ల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక అవసరమైన వారు ఆన్లైన్ కూపన్ తీసుకొని మంగంపేట, వెంకటరాజుపేట, రాయచోటి, టంగుటూరు, పీలేరు నందు ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ పాయింట్ ల దగ్గరికి వెళ్లి ఇసుక తెచ్చుకోవాలన్నారు. ఇసుక రీచ్ ల నందు ఒక మీటరు లోతు కంటే ఎక్కువ లోతులో ఇసుక తీయరాదన్నారు. ఇసుక ఎక్కువ లోతు నుంచి తీస్తున్నారని చాలా గ్రామాల నుంచి పిర్యాదులు వచ్చాయన్నారు. ఇలా కంప్లైంట్స్ రాకుండా నిబంధనల ప్రకారం ఒక మీటరు లోతుకు మించి ఇసుక తీయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాడు నేడు పనులకు అవసరం మేరకు ముందు జాగ్రత్తగా స్కూల్ స్టాక్ పాయింట్ నందు ఇసుక నిల్వలు ఉంచుకోవాలన్నారు. ఇసుక సమస్య వల్ల ఎక్కడ కూడా నాడు నేడు పనులు ఆగకూడదన్నారు.ఈ కార్యక్రమంలో మైన్స్ డిడి వెంకటేశ్వర రెడ్డి, డిఈఓ రాఘవరెడ్డి, డిటిఓ శాంతకుమారి, హౌసింగ్ పిడి సివయ్య, నీటిపారుదల శాఖ ఎస్ఈ కృష్ణ మూర్తి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



**రాయచోటి.అక్టోబర్ 15 ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో యువత ఎక్కువగా ఫేస్‌బుక్, టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ తదితర సామాజిక మాద్యమాలలో యువత ఉంటూ వాటిపై తగు జాగ్రత్తలు తీసుకోకపోతే సైబర్ నేరగాళ్ల వలలో పడే మోసపోయే అవకాశం ఉందని ఎస్పీ తెలియజేశారు. కొందరు సైబర్ నేరగాళ్లు ఇలాంటి సామాజిక మాద్యమాలలో యాప్ ద్వారా గేమింగ్ ఇన్వెస్టెమెంట్ లింక్‌లు పేరిట మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరగాళ్లు పంపిన లింక్‌లు క్లిక్ చేసిన ఎడల ఆ లింక్ నందు మీరు పెట్టిన డబ్బుకు రెట్టింపు డబ్బులు కొద్ది నిమిషాల్లోనే పొందవచ్చని ఒక ప్రమోట్‌ను ఓపెన్ చేయండి అని చెప్పడం జరుగుతుంది. అలా ఓపెన్ అయిన వెబ్ సైట్ మొదటగా మీరు లాగిన్ అవడం కోసం మరియు లావాదేవీలు జరపడం కొరకు మీ యొక్క వివరాలు ఎంటర్ చేయమని తెలపడం జరుగుతుంది. అది మీరు నమ్మి మీ యొక్క యూపిఐ వివరాలు ఎంటర్ చేస్తే ఆ తర్వాత వెబ్ సైట్ నందు ఇన్వెస్టమెంట్ చేయ డానికి గాని సంబందిత గేమ్ నందు కానీ పెట్టుబడి పెట్టడం కోసం పేమెంట్ చేయమని చెప్తారు. అది నమ్మి మీరు పేమెంట్ అప్పుడే మీ యొక్క ఖాతాలో డబ్బులు పోవడం మొదలవుతుంది. మీకు ఎటువంటి బ్యాంక్ అలర్ట్ రాకుండా ఉండే విధంగా ఆ వెబ్‌సైట్‌లో డిజైన్ చేసి ఉంచుతారు. మీరు అనుమానంతోనే లేక ఇక చాలు అనుకొని వెబ్‌సైట్ నుండి బయటకు రాగానే మీ యొక్క బ్యాంక్ అలర్ట్ వస్తాయి. కాబట్టి ప్రతి ఒక్కరు ఇలాంటి సైబర్ నేరగాళ్లకు ఆకర్షితులు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీ యొక్క బ్యాంకింగ్ వివరాలు లేదా అకౌంట్ వివరాలు ఖాతా వివరాలు ఇటువంటి లింక్‌ల నందు ఎంటర్ చేయకుండా ఉండాలి. ఎవరైనా ఈ విధంగా మోసపోయినట్లయితే 1930 కు లేదా సైబర్‌క్రైమ్‌కు పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## జనరంజక పాలన జగనన్నకే సాధ్యం : ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 15 ప్రభాతవార్త**

రాష్ట్రంలో జనరంజక పాలన ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని విపిఆర్ కండ్రిక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలకు అతీతంగా చక్కటి పాలనను అందజేస్తున్నారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యమంత్రిపై ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారని, నిరుపేదలకు సేవ చేయడంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం అద్భుతమని అన్నారు. మహిళల్లో ఆర్థిక అభివృద్ధి కోసం వారికి అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల మహిళలు నిరంతరం సంతోషంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేయాల్సిన అవసరం ఉందని, భావితరాలకు నాందిగా సచివాలయ వ్యవస్థ ద్వారా ఎంతోమందికి లాభదాయకమైన పరిశ్రమలను ముఖ్యమంత్రి అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్‌లు రమేష్‌వర్మ, విపిఆర్ కండ్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, సుధాకర్‌రాజు, ఎంపిడిఓ నాగార్జున, ఉపాదిహామి ఎపిఓ ఉమామహేశ్వర్‌రావు, వెలుగు రవి, సుబ్బరామరాజు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ అభివృద్ధి పనులు వేగవంతం భేష్ : ఎమ్మెల్యే

తంబళ్లపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో కాంట్రాక్టర్ సతీష్‌రెడ్డిని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రశంసించారు. శనివారం ఆయన మల్లయ్య కొండను దర్శించుకొని మహాశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కొండపై నిర్మాణం జరుగుతున్న పంచాయతీరాజ్ అతిథి గృహం పనులను నిశితంగా పరిశీలించి పనులు నాణ్యతగా వేగవంతం చేయాలని కోరారు. అనంతరం తాగునీటి పథకం ట్యాంకును పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఆయన వెంట పీఆర్ ఏఈ మరినాథ్, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, తంబళ్లపల్లె సర్పంచ్ నీలూ మైనుద్దీన్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధా కర్‌రెడ్డి, టైలర్ అమీన్‌పీర్, దేవాలయ శాఖాధికారి కొండకిట్ట, ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్‌కలామ్ జయంతి

బి.కొత్తకోట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



మండలంలోని వివిధ పాఠశాలలో డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. బి.కొత్తకోట నగర పంచాయతీలోని మోడల్ స్కూల్, ఉర్దూ ఉన్నత పాఠశాల, పడమర ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలామ్ జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఆయా పాఠశాలలో జరిగిన సమావేశాల్లో పలువురు వక్తలు అబ్దుల్‌కలామ్ జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమాల్లో ఎంఈవో రెడ్డిశేఖర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సీనునాయక్, శంకర్‌రెడ్డి, నాయకులు నక్కా మహేష్, పవన్ కుమార్, ఉర్దూ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మాలిక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఓటర్ నమోదుపై అవగాహన

బి.కొత్తకోట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం సూచించిన సూచనల మేరకు పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని బీజేపీ తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి నాయకులు గోరంట్ల రమేష్, పిల్లేస్వామినాయక్‌లు కోరారు. శనివారం తంబళ్లపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకుల సమావేశం జరిగింది. బీజేపీ రాష్ట్ర కోఆపరేటివ్ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, గిరిజన మోర్చ కార్యదర్శి కావిడి రవీంద్ర, జిల్లా లీటల్‌సెల్ కన్వీనర్ అమర్‌నాథ్, జిల్లా గిరిజన మోర్చ అధ్యక్షుడు శేఖర్, ఉపాధ్య క్షుడు పిల్లేస్వామినాయక్, మహిళా మోర్చ కార్యదర్శి శోభారాణి ప్రసంగిస్తూ పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా గ్రామాల్లో అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ బి.కొత్తకోట మండల అధ్యక్షుడు శంకర్ మూర్తి, నాయకులు రంగారెడ్డి, జయరామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంకర పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



అబ్దుల్‌కలాం 90వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదిత్య ఇంజనీరింగ్ కలాశాలలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం విగ్రహానికి వెల్‌విషర్స్ గిరిష్, ఎస్ఐ రమా దేవి, సాయిడ్రైవింగ్ స్కూల్ నిర్వాహకురాలు, వెల్‌విషర్స్ సభ్యురాలు రేణుక పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వెల్‌విషర్స్ సభ్యులు పాల్గొన్నారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామి లింగారెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం నైపుణ్యం ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.సతీష్ బాబు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అమ్‌అద్మీ పార్టీ అధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు క్రిష్ణమూర్తి సునీల్, ముఫీ, కిరణ్, పేపర్‌బాయ్స్ పాల్గొన్నారు.

## ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ వాతావరణాన్ని కాపాడాలని వినతి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 15 ప్రభాతవార్త :




ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ వాతావరణాన్ని కాపాడాలంటూ డాక్టర్ బి.రిచ్చర్డ్ స్టీపెన్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మెడికల్ సెంటర్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెస్లి, డాక్టర్ ప్రశాంత్‌లు మాట్లాడుతూ ఆరోగ్యవరం మెడికల్ సెంటర్‌కు వందేళ్ళ చరిత్ర ఉందాదన్నారు. ఇటీవల ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించడానికి ఆరోగ్యవరం లోకల్ అథారిటికి కేటాయించిన భూముల్లో 60ఎకారాలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. టిబి రోగులకు నిలయంగా మారిన ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ వాతావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతో ఉందన్నారు. శానిటోరియంలో బ్రిటీష్ ప్రభుత్వం అప్పట్లో 264 ఎకరాల స్థలాన్ని శాశ్వత లీజ్ కింద కేటాయింపు చేసిందని తెలిపారు. ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వడం ద్వారా ఇక్కడి వాతావరణంలో సమతుల్యత కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం టిబి రోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఇండ్లు నిర్మాణాన్ని మరోచోటుకు తరలించాల్సిందిగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రశాంత్, ప్రాజెక్టు కోఆరినడనేటరన్ క్రిష్టినాజాన్సన్, రేణుకా కరుణాకరన్, సురేష్, నిషా, రాణి. సువర్ణ వసంత పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో అంతర్జాతీయ హ్యాండ్‌వాషింగ్ దినోత్సవం

కురబలకోట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



మండలంలోని ఏపి మోడల్ స్కూల్‌లో శనివారం సేవ్‌ది చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ హ్యాండ్ వాషింగ్ దినోత్సవం విద్యార్థులచే చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటూ ప్రతి ఒక్కరు చేతులు శుభ్రంగా కడుగుకొని నులిపురుగుల నివారణ చేసుకోవడం మంచిదన్నారు. హెచ్‌ఎఫ్‌సి బ్యాంకు సహకారంతో స్లెమ్‌ల్యాబ్ ఏర్పాటు, బడిమానేసిన పిల్లలను గుర్తించడంపై వంటి కార్యక్రమాలు సేవ్‌ది చిల్డ్రన్ సంస్థ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, వెంకటరమణ పాల్గొన్నారు.

## మిట్స్‌లో అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు

కురబలకోట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



మిట్స్ కళాశాలలో అబ్దుల్‌కలాం జయంతి వేడుకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ కమాల్‌బాషా మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ఒకరు అని, శాస్త్రవేత్తగా, ఉపరాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన ఆయన భారతరత్నం అని కొనియాడారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్‌కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం స్వాధీనం వ్యక్తి అరెస్టు

పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

మండలంలోని మద్దయ్యగారిపల్లె గ్రామ పంచాయితీలో శనివారం బురుజుపల్లెకు చెందిన నాగార్జున వ్యక్తి వద్ద అక్రమమద్య ఉన్నట్లు పోలీసులు గుర్తించి అతని వద్దనుంచి కర్నాటక మద్యం 27ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు ఎస్ఈబి సిఐ మల్లిక తెలిపారు.

## హస్తకళాకారులకు ఆధునిక మిషన్లు పంపిణీ

కురబలకోట, అక్టోబర్ 15 ప్రభాతవార్త :



టెర్రకోట హస్త కళాకారులకు ఆధునిక మిషన్లను అందజేయడంతో వారికి శ్రమ, వ్యవప్రయాసాలు తగ్గిపోతాయని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. అంగళ్ళు సిఎఫ్సీ సెంటర్లలో టెర్రకోట కుటుంబాలకు ప్లగ్‌మిల్, క్లెమెక్సింగ్ రోలర్ పవర్‌వీల్ వంటి ఆధునాతన మిషన్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు విషన్లతో పనిచేసే మోడరన్ మిషన్లను సబ్సిడీపై అందజేయడం జరిగిందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ కుండలు, బొమ్మలు చేసుకోవడానికి వీలు ఉంటుందని తెలిపారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. సిఎం జగన్‌ను మళ్ళీ ఆశీర్వ దించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడిలు తులసీ, సత్య నారాయణ, జడ్పిటిసి బైసాని జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి దస్తగిరిసాబ్, తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, సర్పంచ్‌లు పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, మనహోర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి, ముత్రా దామోదర్‌రెడ్డి, ఏసీ గంగాధర్, ఏపిఎం నీరజ పాల్గొన్నారు.

## జేఎన్‌టియు కళాశాలలో కలాం జయంతి వేడుకలు

కలికిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



కలికిరి జేఎన్‌టియు కళాశాలలో శనివారం భారత మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్‌కలాం జయంతి వేడుకలు ఎన్ఎస్ఎస్ యూనిట్-2 కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.హరిత ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ఆవరణంలో అబ్దుల్‌కలాం చిత్రపటాన్ని ముగ్గులతో వేయించి భారత మాజీ రాష్ట్రపతిపై అభిమానాన్ని, ఆయన దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సుభాష్, అధ్యాపకులు రాజేంద్ర ప్రసాద్, బషీర్‌ఖాన్, పి.విమల పాల్గొన్నారు.

## మేడికుర్తి పిహెచ్‌సిలో పని చేయని బయోమెట్రిక్

కలికిరి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

మండలంలోని మేడికుర్తి ఆరోగ్య కేంద్రంలో కొద్ది రోజులుగా బయోమెట్రిక్ పనిచేయడం లేదు. విధులు నిర్వ హి స్తున్న కొందరు విధులకు గైర్హాజరు అవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వైద్యసిబ్బంది పిహెచ్‌సిలకు ఉదయం 9గంటలకే హాజరై భయోమెట్రిక్ వేయాల్సి ఉంది. అదే విధంగా సాయంత్రం 4గంటలకు మరోసారి బయోమెట్రిక్ వేయాల్సి ఉంది. కాని ఈ పిహెచ్‌సిలో బయోమెట్రిక్ పనిచేయంతో సిబ్బందిలో కొందరు సమయపాలన పాటించకపోవడం, విధులకు కూడా దుమ్మాకొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా జిల్లా ఉన్నాతాధికారులు స్పందించి వైద్యసిబ్బంది విదులకు సకాలంలో హాజరై బయోమెట్రిక్ వేసి గ్రామాల్లో పర్యటించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు.

## క్రీడాకారుడు హనీఫ్ మృతదేహానికి ఎమ్మెల్యే చింతల నివాళి

వాల్మీకిపురం,అక్టోబర్ 15 :ప్రభాతవార్త :



వాల్మీకిపురం పట్టణం నాయక్‌వీధికి చెందిన సీనియర్ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు హనీఫ్(68) మృత దేహానికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రా రెడ్డి నివాళులర్పించారు. గుండెపోటుకు గురై శ్కువారం సాయంత్రం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్రీడాకారుడు హనీఫ్ వాలీబాల్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్ క్రీడలలో ఎంతో ప్రావిణ్యత కలిగి ఉండేవారని, యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. జిల్లా బాస్కెట్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి, క్రీడాకారులు రవి చంద్ర, సుబ్రమణ్యం, సాయిభార్గవ్, ఆర్‌బికే చైర్మెన్ నీళ్ల భాస్కర్, నాయకులు నిర్దాల్ శ్రీధర్ రాయల్, మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్, సైపుల్లా, చికెన్ మస్తాన్, ఖాద్రి పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలాం జీవితం స్పూర్తిదాయకం

పీలేరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప శాస్త్రజ్ఞుడు మాజీ రాష్ట్రపతి భారతరత్నం డాక్టర్ ఏపిజే అబ్దుల్‌కలామని పీలేరు జేఏసి ముస్లిం నాయకులు కొనియాడారు. శనివారం కలాం జయంతి వేడుకలను జరుపుకొన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పాలు, పండ్లు పంచిపెట్టారు. శ్రీహరికోటలోని ఎస్ఎఆర్‌పిని కలాం పేరుగా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు మహమ్మద్‌ఫీర్, మౌళాల, సలీం, ఫైరోజ్, మాజీ ఉపసర్పంచ్ మహ మ్మద్ ఫీర్, ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్, రాజేష్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## రామాయపల్లె ఎంపిపి పాఠశాలలో కలాం జయంతి వేడుకలు

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 15ప్రభాతవార్త:



భరత మాత ముద్దుబిడ్డ, భారతరత్న అవార్డు గ్రహీత మిస్సైల్ మ్యాప్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మండలంలోని రామాయపల్లె ఎంపిపి పాఠశాలలో శనివారం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాపాధ్యాయులు తుపాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ కలాంకు విద్యార్థులంటే చాలా మక్కువ, ఆయన చివరి క్షణాలు కూడా విద్యార్థులకు బోధిస్తూ మరణించారన్నారు. అందుకే ఆయన జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు. అబ్దుల్ కలాం అద్భుత సూక్తులు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

## మూడు రాజధానులకు మద్దతుగా గోడపత్రాలు ఆవిష్కరణ

గాలివీడు.అక్టోబర్ 15 ప్రభాతవార్త



మూడు రాజధానులకు మద్దతుగా వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్.ఖాదర్ మోహి ద్దిన్ గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మూడు రాజదానులతోనే అభివృద్ధి వివేంద్రీకరణ జరుగుతుందన్నారు. హైకోర్టు నిర్మాణం ద్వారా కరువు ప్రాంతాలయిన రాయలసీమ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు సుధాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, గంగాధరనాయుడు, అన్నమయ్య జిల్లా సోషియల్ మీడియా కోకన్వీనర్ మాలసాని భరత్‌కుమార్, రాయచోటి నియోజక వర్గ సోషియల్ మీడియా కోకన్వినర్ సమీర్ పాల్గొన్నారు.

## 26,27న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలు

జమ్మలమడుగు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



అక్టోబరు 26, 27 తేదీల్లో కడప నగరంలో జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్పీ జూనియర్ కాలేజీలో రాష్ట్ర కమిటీ సమావేశాల కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలని పేర్కొన్నారు. సమావేశాలకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య నాయకత్వం అంతా హాజరవుతున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కిరణ్ పాల్, సునీల్, చెన్నయ్య, వెంకటన్న, భాను పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి

### - మెప్మా రాష్ట్ర అధ్యక్షులు లోమడ గంగులయ్య

జమ్మలమడుగు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రోగ నిరోధక శక్తి పెంచుకోవడంతో పాటు స్వచ్ఛత పాటించాలని మెప్మా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు లోమడ గంగులయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక మెప్మా కార్యాలయంలో మెప్మా కోఆర్డినేటర్ల అధ్యక్షతన మెప్మా రీసోర్స్ పర్సన్లకు మరియు డ్వాక్రా సంఘాల లీడర్లకు ప్రపంచ హ్యాండ్ వాష్ డే సందర్భంగా స్వచ్ఛత కార్య క్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో అధికంగా వర్షాలు కురుస్తుండడంతో ఎక్క డెక్కడ నుంచో కొత్త నీరు వచ్చి చేరుతుందని, జలాశయాలు నదులలో నీటి ప్రవాహం అధికంగా ఉందని తెలిపారు. దీని వల్ల కలుషిత నీరు తాగునీటిలో కలిసే ప్రమాదముందన్నారు. అంటువ్యాధులు, జ్వరాలు వంటివి వచ్చే ప్రమాద ముందని కావున నీటిని కాచిచల్లార్చి తాగడం ఉత్తమమన్నారు. భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. తమ పరిసరాల్లోని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా కృషి చేయాలన్నారు. అనంతరం కోఆర్డినేటర్ రసూలమ్మ మాట్లాడుతూ మహిళలే అధికంగా ఇంటి పని చేస్తూ ఉంటారని స్వచ్ఛతపై అవగాహన ఎక్కువగా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఉషారాణి, డీఈవో శ్రీనివాసులు, మెప్మా ఆర్పీలు, లీడర్లు పాల్గొన్నారు.

## ది మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం

జమ్మలమడుగు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



ది మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ది ఇండి యా ఏపీజే అబ్దుల్ కలాం అని మమతా సైకిక్ దళ్ జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం ఓబులేసు మాజీ రాష్ట్ర పతి డా.అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి రాష్ట్రపతిగా, భారత రత్నగా నిరాడంబరంగా దేశ ప్రగతికి, శాస్త్ర సాంకేతిక రంగంలో విశేష కృషి చేసి దేశ ప్రతిష్టను అనుమడింప జేసిన మహోన్నత వ్యక్తి, భారత రక్షణ రంగం బలోపేతానికి కృషి చేసిన ఆధునిక పితామహుడు అని ఆపర మేధావి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని భారతదేశ ప్రజలు మరచిపోరని భారతమాత ముద్ద బిడ్డ ఏపీజే కలాంను ఎప్పటికి స్మరించుకుందామని తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకొన్న దేవగుడి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



మైలవరం మండలం దొమ్మర నంద్యాల గ్రామంలో జ్యోతులు సందర్భంగా చౌడమ్మ అమ్మవారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలను జమ్మలమడుగు తెదేపా నయోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి నిర్వహించారు. అనంతరం బూసిరెడ్డి ఏర్పాటు చేసిన విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాయల్ కిరణ్, ప్రహ్లాద, తులసిరెడ్డి, బుసిరెడ్డి, సుబ్బయ్య, శివుడు, రామ కృష్ణారెడ్డి, చైతన్యరెడ్డి, పల్లా వెంకటేష్, ప్రసాద్, నాగలక్ష్మయ్య, ఆది నారాయణ, వాసు, ఇమాం హుసేన్, సాల్మన్, గైబు, నూర్‌బాషా, నూర్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలోనే మైనారిటీలకు అధిక ప్రాధాన్యత

### - వైసీపీ మైనారిటీ యువ నాయకులు ఉమ్మర్

బద్వేలు అర్బన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలలో భాగంగా అనతి కాలంలోనే అమలుచేసి ప్రజలందరి ఆదరాభిమానాలు పొందారని వైఎస్సార్ సీపీ మైనారిటీ యువ నాయకులు ఉమ్మర్ అన్నారు. శనివారం వార్త విలేఖరితో ఉమ్మర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ ఎట్టిన పథకాలపై ప్రజలందరూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. జగనన్న పథకాలే ప్రజలకు అండగా ఉంటున్నాయని, కుల, మత బేధాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పథకాలు వారి ఇంటి ముంగిటికే చేరేలా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలలో ఏమాత్రం వెనక్కి తగ్గకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభు త్వ పథకాలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే పేద ముస్లింలలో వివాహా లు చేసుకోవడానికి గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ కళ్యాణమస్తు షాదీ తోఫా ద్వారా లక్ష రూపాయలు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పట్ల ఇటీవల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలలో ముస్లిం మైనారిటీలకు ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు అని ్న విధాలుగా సముచిత స్థానం కల్పించడం ఎంతో సంతోషదాయకం అని వారు అన్నారు.

## చింతం సుబ్బారెడ్డికి శీకాంత్ రెడ్డి నివాళి

రాయచోటి.అక్టోబర్ 15 ప్రభాతవార్త



రాయచోటి మండలం గొర్లముదివీడు గ్రామం చెర్లోపల్లె కు చెందిన చింతం సుబ్బారెడ్డి (68) అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. సుబ్బారెడ్డి భౌతికకాయాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలు సందర్శించి నివాళులు అర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గుంతలు పూడ్చిన ట్రాఫిక్ పోలీస్‌లు

రాయచోటి.అక్టోబర్ 15 ప్రభాతవార్త



రాయచోటి పట్టణం తానా సర్కిల్ వద్ద సుండుపల్లె రోడ్డు నందు గల గుంతలను జెసిబి ద్వారా మట్టి వేయించి ట్రాఫిక్ పోలస్‌లు ప్రజలు మన్ననలు పొందారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో రోడ్డు గుంతలు మయం కావడం వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురవుతుంటే గమనించిన ట్రాఫిక్ పోలస్‌లు జెసిబి ద్వారా షాపుల ముందర ఎత్తుగా ఉండే మట్టి దిబ్బలను తొలగించారు. దీని వల్ల వాహనాలకు రోడ్డు విశాలంగా రాకపోకలకు అంతరాయం లేకుండా ఏర్పాటయింది.

## సుడిగాలి పర్యటనలో సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి రూరల్.అక్టోబర్ 15 ప్రభాతవార్త



రాయచోటి నియోజకవర్గపు తెలుగు దేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు శనివారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని గరుగుపల్లెలో జరుగుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమానికి కార్యకర్తలు పిలుపుమేరకు మాజీ టీటీడి పాలకమండలి సభ్యులు ప్రసాద్‌బాబు కళ్యాణోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమాలు చేశారు. పూజారి ప్రసాద్‌బాబుకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. అనంతరం గాలివీడు మండలం చెక్కవాళ్లపల్లెలో వారం క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటికి వచ్చిన రెడ్డెయ్యను మాజీ పాలకమండలి సభ్యులు ప్రసాద్‌బాబు వాళ్ల ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాలివీడు గోరాన్ చెరువు గ్రామం ఆవుల శెట్టివారి పల్లెలో అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రసాద్‌బాబు వారి స్వగృహం వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు.

## భూపేష్‌రెడ్డి, సుధీర్‌రెడ్డికి సన్మానం

జమ్మలమడుగు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



స్థానిక జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ జమ్మల మడుగు నియోజకవర్గ అధ్యక్షుడు తలారి రంగనాథ్, టీఎన్ఎస్ఎఫ్ జమ్మల మడుగు ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని టీఎన్ఎస్ఎఫ్ కమిటీలో నూతనంగా ఎన్నిక చేసిన సందర్భంగా జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటు అధ్యక్షుడు గొరిగెనూరు సుధీర్‌రెడ్డిని శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా దేవగుడి భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో సీపీఎస్ రద్దుపై ఇచ్చిన మాటను సీఎం జగన్ నిలబెట్టుకోవాలన్నారు. సీపీఎస్‌పై కమిటీల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శెట్టిపల్లె పవన్ కుమార్ రెడ్డి, నాగదీప్ తేజ, ఉపేంద్ర, పాలూరు సుధీర్‌రెడ్డి, సునీల్, మల్లేష్ నాయక్, భారత్ కుమార్‌రెడ్డి, ఈశ్వర్‌నాయక్, భానునాయక్, రమణ, రియాజ్, ప్రేమ్ కుమార్, దస్తగిరి, కళ్యాణ్, కదీర్ పాల్గొన్నారు.

## జ్యోతుల మహోత్సవంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



మైలవరం మండలం దొమ్మర నంద్యాల గ్రామంలో జ్యోతుల మహోత్సవం సందర్భంగా శనివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఇసుక రూ.2500 మించి అమ్మితే చర్యలు

తంబళ్లపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో గత 2 వారాలుగా తహసీల్దారు కళావతి ఇసుక పర్మిట్లను రద్దు చేయడంతో అటు నాడు-నేడు పనులు స్తంభించిపోగా, ఇటు జగనన్న పక్కా గృహాల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తహసీల్దారు ఆదేశాలతో మండలంలో ఇసుక సరఫరా లేకపోగా కొందరు గతంలో డంపింగ్ చేసుకున్న వ్యాపారులు పండగ చేసుకున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుక రూ.3500 నుంచి రూ.4వేలకు అమ్మి సొమ్ము చేసుకున్నారు. 2 వారాలుగా జగనన్న కాలనీల లబ్ధిదారులు, ప్రజలు, నాడు-నేడు పనులు చేస్తున్న కమిటీ సభ్యులు ఇబ్బందులు గమనించి తహసీల్దారు ఓ మెట్టు దిగి అనుమతి ఇచ్చారు. వ్యాపారులు ఇసుక డిమాండ్ సృష్టించకుండా పీలేరు నియోజకవర్గంలోని ఇసుక రీచ్ నుంచి పెద్దఎత్తున ఇసుక దిగుమతి చేసుకుంటున్నట్లు చెప్పారు. జగనన్న లబ్ధిదారులు, నాడు-నేడు పనుల నిర్వాహకులు, ప్రజలు మోసపోకుండా ట్రాక్ ఇసుక రూ.2500 మించి చెల్లించరాదని తెలిపారు. ట్రాక్టర్ యజమానులు నిబంధన అతిక్రమిస్తే సీజ్ చేస్తామని ఆమె హెచ్చరించారు.

## ట్రేడ్ ట్యాక్స్ తగ్గించాలని మేయర్‌ను కలిసిన వ్యాపారులు

కడప ఏడురోడ్లు, అక్టోబరు 15, ప్రభాతవార్త:

నగరంలోని నగరపాలక సంస్థ మేయర్ చాంబర్‌లో వస్త్ర దుకాణ వ్యాపారస్థుల అసోసియేషన్, బంగారు నగల దుకాణ వ్యాపారస్థుల అసోసియేషన్ నాయకులు శనివారం ట్రేడ్ లైసెన్స్ అడ్వైజర్స్‌మెంట్ ట్యాక్స్ పలు సమస్యలను నగర మేయర్ సురేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. మేయర్ అధికారులతో మాట్లాడి పన్ను తగ్గించుటపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో వ్యాపారస్థులు రాజశేఖర్‌రెడ్డి, కుమార్, చెన్నంశెట్టి మురళీ, మల్లి, రాఘవేంద్ర, ఖదీర్ పాల్గొన్నారు.

## వివిధ రకాల పన్నులతో ప్రజలు విలవిల

### కొత్తగా భూగర్భ జలాలు ఉపయోగిస్తే పన్ను

### తీరుమారకుంటే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని కార్పొరేటర్ల హెచ్చరిక

కడప ఏడురోడ్లు, అక్టోబరు 14, ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడ లేని విధంగా ఏపీ ప్రభుత్వం పన్నులు వసూలు చేస్తోంది. ఇంటి పన్నులు అమాతంగా పెంచేసింది. చెత్త పన్ను మురికి వాడల్లో ఒక రకం, మురికి వాడలు కానీ ప్రాంతాల్లో ఒక రకం. వాణిజ్య ప్రాంతాలకు మరో రకం, చిన్న చిన్న షాపులకు మరో రకం. ఇలా అనేక రకాలుగా పన్నులు విధించడం, విద్యుత్తు బిల్లులు ట్రూ అప్ ఛార్జీలు అదనంగా కలిపి అధిక ఛార్జీలు వసూలు చేస్తోంది. కొత్తగా 200 యూనిట్లు కంటే ఎక్కువ విద్యుత్తు ఉపయోగించే గృహాలకు, పరిశ్రమలకు సముదాదాయాలకు స్మార్ట్ మీటర్లు అమర్చే కార్యక్రమం చేపట్టనుంది. దేశంలో ఎక్కడా, ఎప్పుడు లేని కొత్త రకం పన్నులు ఏపీ ప్రభుత్వం వేయనుంది. అదే భూగర్భ జలాలను ఉపయోగిస్తే పన్ను వసూలు చేసినట్లు సమాచారం. సామాన్యుల నుంచి మొదలుకొని పరిశ్రమల యాజమాన్యం బోర్ నీరు ఉపయోగిస్తే పన్ను వసూలు చేయనుంది. కడప నగరపాలక సంస్థ కమిషనర్ ప్రభుత్వ పన్నులు అమలు చేస్తున్న విధానాన్ని కార్పొరేటర్లు వ్యతిరేకిస్తున్నారు. ఏకంగా 43 మంది కమిషనర్ తీరును మార్చుకోకపోతే మూకుమ్మడిగా రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించినట్లు తెలుస్తోంది. కమిషనర్‌కు వారం రోజులు డెడ్‌లైన్ ఇచ్చినట్లు సమాచారం.

## మొక్కలు నాటిన బాలయ్య

పెండ్లిమర్రి, అక్టోబరు 15, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామంలోని శ్రీవెంకటేశ్వర స్వామి గుడి ఆవరణలో శనివారం చెట్ల పెంపకం కార్యక్రమంలో భాగంగా జడ్పీ వైస్ ఛైర్మన్ పి.బాలయ్య మొక్కను నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ హుసే నయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రాజారెడ్డి, పీల్డ్‌అసిస్టెంట్ సుబ్బరాయుడు, శివ, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులను కలిసిన వ్యవసాయ సిబ్బంది

పెండ్లిమర్రి, అక్టోబరు 15, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలంలోని ఏపీసీఎన్ఎఫ్ గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను శనివారం వ్యవసాయ సిబ్బంది కలిశారు. తప్పిరెడ్డిపల్లె, పెండ్లిమర్రి గ్రామ పంచాయతీలలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పంటలను పరిశీలించి పరిస్థితిని వారి దగ్గర నుంచి వివరాలను సేకరించారు వారికి సూచనలను, సలహాలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణమరాజు అందజేశారు. మనోహర్‌రాజు మాట్లాడుతూ ప్రకృతి వ్యవ సాయం చేయడానికి రైతులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఎంసీఏ, ఎం, ఎల్-2, ఐసీఆర్పీలు హాజరయ్యారు.

## పెండ్లిమర్రి సచివాలయం తనిఖీ చేసిన జడ్పీ సీఈవో

పెండ్లిమర్రి, అక్టోబరు 15, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి సచివాలయాన్ని శని వారం జడ్పీ సీఈవో సుధాకర్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సచివాలయం సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని వారి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రోడ్లపైన చెత్తా చెదారం ఉండకూడదని తెలిపారు. శుభ్రంగా ఉంటేనే మంచిదన్నారు. కార్యక్రమం లో ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

కడప, అక్టోబరు 15, ప్రభాతవార్త:

కమలాపురం మండల పరిధిలోని పాపాగ్ని నది కట్ట వద్ద గల ముళ్ల పొదల్లో శనివారం జూదమాడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి రూ.8520 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషాకు సన్మానం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



నూతనంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్, సెక్రటరీగా నియమితులైన డా.ఎస్.అయ్యూబ్ హుసేన్ ఉప ముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్‌బాషాను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్‌బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉర్దూ భాషాభివృద్ధికి ఉర్దూ విద్యా వ్యవస్థకు పటిష్టం చేయడానికి కృషి చేయాలని ఉర్దూ అకాడమీ డైరెక్టర్/సెక్రటరీ అయ్యూబ్ హుసేన్‌ను కోరారు. డా.అయ్యూబ్ హుసేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉర్దూ భాష మహర్దశకు, ఉర్దూ మాధ్యమ విద్యా సంస్థల సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సయ్యద్ హిదయతుల్లా, మహమ్మద్ ఇర్షాద్, అబ్దుల్ రజాక్, డా.సర్తాజ్ హుసేన్, సిరాజుద్దీన్, అబ్దుల్ రెహ్మాన్, ఇలియాస్ బాషా, హాజీ అబ్దుల్ హకీం, షాహిదుల్లా, మహ్మద్ అయ్యూబ్, షాకీర్ హుసేన్, ఇర్షాద్, సిరాజ్, ఖాజాపీర్, మహబూబ్‌బాషా, వాజిద్, షాహబుద్దీన్ పాల్గొని ఉర్దూ అకాడమి సెక్రటరీ డా.ఎస్.అయ్యూబ్ హుసేన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మన చేతుల్లోనే మన ఆరోగ్యం

కడప ఏడురోడ్లు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



అంతర్జాతీయ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా నగరపాలక ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇలియాస్ బాషా,పీడీ సాజిద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుష్పలత మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని ప్రతి ఒక్క రూ చేతులను పరిశుభ్రంగా ఉంచుకొని తమ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. పీడీ సాజిద్ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఇలియాస్ బాషా విద్యార్థులకు చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఆర్పీ శంకర్, ఉపాధ్యాయులు షాబుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీజే అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకలు

కడప ఏడురోడ్లు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



నగరంలో భారత దేశ మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ ఏపీజే అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకలు పలు సంఘాలు ఘనంగా నిర్వహించాయి. ఏపీజే ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ వారు పాత రిమ్స్‌లోని ఆదరణ నిరాశ్రయుల వసతి గృహంలో, రోడ్ల పక్కన ఉన్న నిరాశ్రయులైన వారికి అన్నం ప్యాకెట్లు అందజేశారు. యునైటెడ్ ముస్లిం ఫోరం, ఎంఆర్‌పీహెచ్ఎస్ రఫిక్ ఖాన్ దస్తగిరి ఆధ్వర్యంలో ముస్లిం ఆర్ఫనేజ్‌లో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి సుంకన్న, ఆటో డ్రైవర్ల సంఘం కార్యవర్గ సభ్యులు సలావుద్దీన్, నాగూరు నాగయ్య, రమేష్, ఫయాజ్, అన్వర్, అన్వర్‌దా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటిస్తే ఆరోగ్యవంతులు

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ సిద్దయ్య, స్వచ్ఛభారత్ కన్సల్టెంట్ మద్దిలేటి జల్జీవన్ మిషన్ సేవా సంస్థ టీం లీడర్ కదిరప్ప నాయుడు పేర్కొన్నారు. అంతర్జాతీయ చేతులు పరిశుభ్రత దినోత్సవం పురస్కరించుకొని శనివారం జాండ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతులను ధారగా పడే నీళ్లతో తడుపుకొని సబ్బుతో శుభ్రంగా కడుగుకోవాలన్నారు. అనంతరం భోజన పదార్థాలు స్వీకరించాలన్నారు. కార్య క్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిశోర్‌కుమార్, కుళాయప్ప, హెచ్ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు ఏఎన్ఎం హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇద్దరు గెజిటెడ్ ఆఫీసర్లు

తంబళ్లపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:



త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు తంబళ్లపల్లె మండలం నుంచి ఇద్దరు గెజిటెడ్ ఆఫీసర్లను నియమిస్తున్నట్లు తహసీల్దారు కళావతి తెలిపారు. శనివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ పట్టభద్రులకు ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులకు ఎంఈవో త్యాగరాజును నియమించామని ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు కార్య క్రమం ముమ్మరం చేయడానికి కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నిక లకు సంబంధించి పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. నూతన ఓటరుగా చేరడానికి సంబంధిత యూనివర్శిటీ నుంచి ఒరిజినల్ డిగ్రీ పట్టా, ఆధార్‌కార్డు, ఓటరు ఐడీ, ఒక పాస్‌పోర్టు సైజు ఫొటోతో గెజిటెడ్ ఆఫీర్లను సంప్రదించాలన్నారు. పట్టభద్రులు నవంబరు 7వ తేదీ లోపు ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవా లన్నారు. నూతన పట్టభద్రుల ఓటరు గుర్తింపు కార్డుల ఎంపిక వేగవంతం చేయాలని ఇందుకు సంబంధిత బీఎల్ఓల సహకారంతో పూర్తి చేయాలని సూచించారు. సమీక్షలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు హరిప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చేతులు శుభ్రంగా కడుక్కొని భుజించాలి

– ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ

తంబళ్లపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:



విద్యార్థులు రోజు విధిగా చేతులు శుభ్రంగా కడుక్కొని భోజనం చేయాలని ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ పిలుపునిచ్చారు. శనివారం కోసువారిపల్లె జడ్పీ హైస్కూల్‌లో ప్రపంచ చేతులు శుభ్రత దినం సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పారిశుధ్యంపై 7 రకాల విధానాలను విశదీకరించారు. భోజనం చేసే ముందు, తరువాత, మరుగుదొడ్డి ఉపయోగించిన తరువాత, చెత్త చెదారం పట్టుకొని, వ్యర్థ పదార్థాలు తాకిన తరువాత సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలని ఈ విధానంతో కడుపులో నులిపురుగుల నివారణ జరుగుతుందన్నారు. దీంతో పాటు అతిసార, శ్వాసకోస వ్యాధుల నివారణ పరివుభ్రతతో సాధ్యమవుతుందన్నారు. అనంతరం చేతులు శుభ్రంగా ఉంచుకొని విద్యార్థుల చేత ప్రమాణ పత్రం చదివించారు. కార్యక్రమంలో హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలాంకు నివాళి అర్పించిన మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట చైర్మన్ బుచ్చర్ ఆరీఫుల్లా

కడప కార్పొరేషన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:



భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవితం మార్గదర్శకమని మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ బుచ్చర్ ఆరీఫుల్లా అన్నారు. భారతదేశపు ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్తగా, 11వ భారత రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించారన్నారు. కడప నగర జూనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు అల్లా బకాష్ ఆధ్వర్యం లో శనివారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కాలం జయంతి వేడుకలు జరిగాయి. అనంతరం ఆరీఫుల్లా మాట్లాడుతూ తమిళనాడులోని రామేశ్వరంలో పుట్టి, తిరు చిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతికశాస్త్రం అభ్యసించి, చెన్నైలోని మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్ పట్టా పొందా రని పేర్కొన్నారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)తో ఒక ఏరో స్పేస్ ఇంజినీర్‌గా పని చేశారని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి, యువతకు ఆయన జీవితం మార్గదర్శకమని తెలిపారు. కార్యక్రమంలో అల్లా బకాష్, సుబ్బ నరసయ్య, షామీర్, శీను, అన్వర్, రాజా పాల్గొన్నారు.

## పాలకొండల్లో కెఓఆర్‌యమ్ విద్యార్థులు

కడప అక్టోబర్ 15, ప్రభాతవార్త



కడప మునిసిపల్ కమిషనర్ వారి పిలుపు మేరకు క్లీన్ పాలకొండలు అనే కార్య క్రమంలో స్థానిక కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. చెత్త, ప్లాస్టిక్ లాంటి హానికారక వ్యర్థాలను ఏరివేసే క్రమంలో మునిసిపల్ కమిషనర్ కార్యక్రమాన్ని పాలకొండలులో నిర్వహించారు. కార్యక్రమంలో కే ఓ ఆర్ ఎమ్ ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రవీణ్ కుమార్, వినేంద్ర, యోగేశ్వర్, గంగ శేఖర్, జెన్నీ, అక్రమ్, శ్రీనివాసులు, హరి, రెడ్డి కృష్ణ కేశవ, హర్ష, దినేష్ రెడ్డితో పాటు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ తులసి కృష్ణ లు పాల్గొన్నారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ సాయి ప్రవీణ్‌కుమార్ కడప మేయర్ సురేష్ బాబుతో కలసి మేము ఈ స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు.

## వాల్మీకులను ఎస్టీలుగా చేర్చడంలో విఫలం

ప్రొద్దుటూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ప్రజా సంకల్ప యాత్రలో వాల్మీకులను ఎస్టీలో చేరుస్తానని ఇచ్చిన మాటను తప్పిన నేపథ్యంలో వాల్మీ కులను ఎస్టీల్లో చేర్చాలని అమరావతిలో వాల్మీకులు చేస్తున్న సత్యాగ్రహ దీక్షకు పూర్తి సంఘీ భావం మద్దతు తెలుపు తున్నట్లు వాల్మీకి యువసేన రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్ల బోతుల నాగరాజు తెలి పారు. ఈ సందర్భంగా శనివారం ఆయన స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. 2019లో వైసీపీ అధిక అధికారంలోకి వస్తే వాల్మీకులను ఎస్టీలో చేరు స్తానన్న జగన్ మాట తప్పారన్నారు. దీనికి నిరసనగా వాల్మీకి జాతి నాయకుడు పెనుగొండ ఈశ్వరయ్య విజయవాడ ధర్నా చౌక్ దగ్గర చేస్తున్న సత్యాగ్రహం దీక్షకు మద్దతుగా వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మండల నియోజకవర్గ జిల్లాల కేంద్రంగా మద్దతు తెలుపుతూ స్థానిక తాసిల్దారు లకు వినతి పత్రం అందజేశామన్నారు కార్యక్రమంలో ప్రొద్దు టూరు వాల్మీకి యువసేన నియోజకవర్గం అధ్యక్షులు శేఖర్ మధు వాల్మీకులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యునాటి ఫౌండేషన్, కడప నగరంలోని మోచంపేటలో గల శ్రీరామకృష్ణా హైస్కూల్ సహకారంతో నిరుద్యోగ యువతి యువకులకు బిజినెస్ అసోసియేట్ కోర్సు నందు ఉచిత శిక్షణ శిక్షణానంతరం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. భారత ప్రభుత్వ గుర్తింపుతో 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు కలవారు, 10వ తరగతి, డిప్లొమో, ఇంటర్, డిగ్రీ పాస్/ఫెయిల్ విద్యార్హత గల యువతీ యువకులకు ఉచిత శిక్షణ, మరియు భోజన వసతి కల్పించబడును. నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని కార్యనిర్వాహక సంచాలకులు బి.హెచ్.వెంకట సుబ్బయ్య తెలిపారు. ఆసక్తి గల యువకులు సంబంధిత పత్రాలతో యునాటి ఫౌండేషన్, శ్రీరామకృష్ణ హైస్కూల్ నందు సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9059995117, 9052418238 నంబర్లను సంప్రదించాలన్నారు.

## శుభ్రత పాటిస్తేనే మంచి ఆరోగ్యం..

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 15, ప్రభాతవార్త:



ఆరోగ్యమే మహాభాగ్యం అని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్ వాష్ డే) సందర్భంగా కడప నగరంలోని జయనగర్ కాలనీలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థినులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం వల్ల వ్యాధి కారక క్రిములు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని, తినడానికి ముందు, బాత్‌రూంకు వెళ్లి వచ్చిన తరువాత చేతులు శుభ్రం చేసుకోవడంతో ఎంతో మంచిదన్నారు. ప్రతి సంవత్సరం అతిసార, శ్వాసకోస సంబంధిత వ్యాధులతో పిల్లలు అధిక సంఖ్యలో మరణిస్తున్న నేపథ్యంలో 2008లో ఐక్యరాజ్య సమితి అక్టోబరు 15వ తేదీ వరల్డ్ హ్యాండ్ వాష్ డేగా ప్రకటించిందన్నారు. వ్యాధులను కలిగించే అనేక రకాల సూక్ష్మజీవులు మట్టి, గాలిలోనే ఉంటాయని అవి టైఫాయిడ్, విరేచనాలు, రక్తహీనత తదితర వ్యాధులకు కారణాలవుతాయన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో మిట్టా కేశవరెడ్డి, జీసీడీవో ధనలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జీవితం మానవ సేవకే అంకితం

బద్వేలు, అక్టోబరు 15 ప్రభాతవార్త :



భారతదేశ 11వ రాష్ట్రపతిగా ప్రజలలో మమేకమై చెరగని ముద్ర వేసుకున్న వారు డా॥ ఏ.పి.జె.అబ్దుల్ కలాం అని ప్రముఖ సాహితీ వేత్త విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు, మొల్ల సాహితీ పీఠం కార్యదర్శి కళకంజేరి గణేష్‌లు పేర్కొన్నారు. శారీరకంగా ఆయ న మరణించినా చిరస్మరణీయులుగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసు కున్నారన్నారు. శనివారం స్థానిక కవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి సభ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కలాం భారత క్షిపణి శాస్త్రవేత్తగా విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి, మానవ సేవకు వారి జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ప్రజల వ్యక్తిగా పేరుగాంచిన అబ్దుల్ కలాం తన 83వ ఏట షిల్లాంగ్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ప్రసంగిస్తూ విద్యార్థుల మధ్య గుండెపోటు వచ్చి 2015 జులై 27న తుదిశ్వాస విడిచారన్నారు.

## ఏపీలో ప్రవేశించిన భారత్ జోడో యాత్ర

కడప ఏడురోడ్లు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో శుక్రవారం డీ-హీరెహల్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రవేశించిందని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 3 రాష్ట్రాల్లో యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకొని ఏపీలోకి అడుగిడిన సందర్భంగా ఏపీ ప్రజానీకం హర్షధ్వానాల మధ్య రాహుల్ గాంధీకి బ్రహ్మరథం పట్టారన్నారు. యాత్ర అక్టోబరు 18న ఉదయం 6.30 గంటలకు కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం క్షేత్ర గుడి హనుమాన్ టెంపుల్ నుంచి మొదలవుతుందన్నారు. అక్టోబరు 19న చాగి గ్రామంలో ప్రారంభమై ఆధోని మీదుగా అరెకల్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారన్నారు. 20న చెన్నాపురం, 21న మంత్రాలయం గుడి సర్కిల్‌నుంచి యాత్ర ప్రారంభమై మాధవరం చేరుకొని అక్కడి నుంచి కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్‌కు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శితిరుమలేష్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరీఫుల్లా, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలా దేవి, బీసీ సెల్ రాష్ట్ర నేత శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షుడు కుళాయప్ప, నగర అధ్యక్షుడు వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి సాదిక్ అలీ, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనంద్, జిల్లా నేతలు సూర్యుడు, అరుణ, సంతోషమ్మ, గోవిందరాజులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సర్వీసెస్ గ్రూప్-4 పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:

కడప, అన్నమయ్య జిల్లాకు చెందిన రెవెన్యూ సర్వీసెస్ గ్రూప్-4 జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపేటర్ మెయిన్స్ పరీక్షలకు అర్హులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీకి చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ సైమన్ ఓ ప్రకటనలో తెలిపారు. గ్రూప్-4 ఉద్యోగం కొరకు 60 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తుందన్నారు. శిక్షణ కాలంలో స్టైఫండ్ మరియు స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని మెరిట్ ఆధారంగా అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు సంబంధిత పత్రాలతో బీసీ స్టడీసర్కిల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకు 9703185382, 9849919221కు సంప్రదించాలని తెలిపారు.

## పరిశుభ్రత పాటించండి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



పట్టణంలోని జమ్మల మడుగురోడ్‌లో గల 2 వ వార్డ్ మునిసిపల్ హైస్కూల్ నందు చేతుల పరిశుభ్రంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుల్లో ముఖ్యఅతిథిగే వార్డు కౌన్సిలర్ ద్వార్మల భారతి పాల్గొని మన ఆరోగ్యం మన చేతుల్లో నే ఉందని, ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ మాట్లుడుతు చేతుల శుభ్రతవల్ల కలిగే ప్రయోజనులు, అపరిశుభ్రంగా ఉండటం వల్ల ఎదురయ్యే దుష్పరిమాణాలను అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత, కమ్యూనిటీ ఆర్గనైజర్ సుబ్బారెడ్డి, ఆశ కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న చల్లారాజగోపాల్ అన్నదానం

ప్రొద్దుటూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో గత 6 నెలలుగా వారంలో ఒకసారి పాదచారులకు నిరాశ్రయులకు ప్రయాణికులకు కడుపునిండా అన్నం పెట్టి సంతృప్తిని కలిగిస్తున్న సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ నిర్వ హిస్తున్న అన్నదాన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు హరిహర ప్రసాద్ ప్రశంసలు కురిపించారు. ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం పాదచారులకు నిరాశ్రయులకు ప్రయాణికులకు సద్విని యోగంగా ఉందన్నారు. పేద కుటుంబాలలో వివాహానికి 300 మందికి భోజనం వసతి కల్పించడం ఎంతో పుణ్యకార్యం అన్నారు. కార్యక్రమంలో భోజనం చేసిన వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా శివ, చల్లా రవి, జయ చంద్ర, సీతంపల్లి రమణ, ఈశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు

## ఘనంగా అబ్దుల్‌కలాం 91వ జయంతి వేడుకలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయంలో శనివారం మాజీ రాష్ట్రపతి దివంగత ఏ.పి.జె. అబ్దుల్ కలాం 91వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చైతన్య సాంఘిక సేవా సంఘం అధ్యక్షులు కరుమూరు వెంకటరమణయ్య విశ్రాంత తెలుగుపండితులు యం.వి. భాస్కర్ రాజు జెవివి నాయకులు ఆరవేటి చంద్ర శేఖర్ రావు ముఖ్యఅతిధులుగా హాజరై అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అబ్దుల్ కలాం సామాన్య కుటుంబంలో జన్మించి వీధిబడిలో చదువుకొని ఇంజనీరింగ్ డిగ్రీ పట్టా సాధించి రక్షణ రంగంలో పరిశోధన సంస్థలో ఉద్యోగం సంపాదించారు. మన భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా పని చేశారన్నారు. భారతప్రభుత్వం 1981లో పద్మభూషణ్, 1990లో పద్మవిభూషణ్ 1997లో భారత రత్నలతో గౌరవాన్ని అందించిందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్, రెడ్డప్పరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, క్రిష్ణమూర్తి విద్యార్థులు పాల్గొన్నారు.

## యుఎఫ్‌క్యుఎస్ ఆధ్వర్యంలో ఖురాన్ కంఠస్థ ప్రతిభాపోటీలు

ప్రొద్దుటూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త



యునైటెడ్ ఫోరం ఫర్ కురాన్ స్టడీస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిన్న ప్పటి నుండే నీతి నియమాలు ధర్మ ధర్మాలు తెలిపే ఉద్దేశంతో ఖురాన్ కంటస్థ ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా బాధ్యులు ఎన్ఎస్ మొహిద్దిన్ తెలిపారు. శనివారం స్థానిక శ్రీనివాసనగర్లోని రేడియన్స్ పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుండే నీతి నియమాలు ధర్మ అధర్మాలు తెలిపే విధంగా అవగాహన కల్పించేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నా మన్నారు పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారంతోపాటు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామన్నారు తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ పోటీలలో పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఆసక్తి కలవారు సెల్ నెంబర్ 9441110141 ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మౌలానా షా నవాజ్ మౌలానా జరీఫ్ నద్వి మౌలానా నజీర్ అహ్మద్ హాఫీజ్ అబ్దుల్ ఖాదర్ బాదుల్లాహ్ దాదా పీర్ పాల్గొన్నారు.

## ఆకలిలేని దేశంగా తీర్చిదిద్దాలి

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ఎంపీజే ఆధ్వర్యంలో శనివారం పొద్దుటూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు వందమందికి పైగా పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎంపీజే రాష్ట్ర సహాయ కార్యదర్శి సలీం పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన రేటింగ్ లో భారత దేశాన్ని ఆకలిలో 107 వ స్థానం ఇచ్చారని, 2014లో ఆకలిలో 55వ స్థానంలో ఉన్న భారతదేశాన్ని ఈ నాటి పాలకులు 107 స్థానానికి దిగజార్చారు, ఆకలి అరికట్టడంలో భారత ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఆసుపత్రి సూపర్డెంట్ ఆనంద్ మాట్లాడుతూ ఎంపీజే చేసే సేవా కార్యక్రమం చాలా ఆనందాన్నిచ్చాయి వారిని ఆదర్శంగా తీసుకుని భారత పౌరులమైన మనం ఆకలితో అలమటిస్తున్న వారిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష పట్టణ ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, కార్యదర్శి అస్లం, సభ్యులు ఇస్మాయిల్, రఫీ, అల్లాబకాష్, ఖలీల్ పాల్గొన్నారు.

## శభాష్ అలీ అక్బర్



కడప ఏడురోడ్లు, అక్టోబరు 15, ప్రభాతవార్త:

స్థానిక 34వ డివిజన్ పరిధిలోని ఖలీల్‌నగర్‌లో పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్య గురించి ప్రజలు కార్పొరేటర్ అలీ అక్బర్‌ను అడిగారు. స్పందించిన అలీ అక్బర్ రోడ్డు నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేయించారు. రూ.1.80లక్షలు అవుతుందని తెలియగా తన సొంత నిధులతో రోడ్డు త్వరలో నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు ఆనందంతో శభాష్ అలీ అక్బర్ అంటున్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆయిల్‌మిల్‌రాజా

ప్రొద్దుటూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహిద్దిన్ పేర్కొన్నారు. శనివారం ఆయన గుడ్ మార్నింగ్ 12వ వార్డ్ కార్యక్రమంలో 4వ రోజు పర్యటించారు ఈ సందర్భంగా వార్డులో ప్రతి తలుపును తడుతూ వారి యోగక్షేమాలు సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను తరితగర్జన పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కొంపల పుల్లన్న వీధిలో నివసిస్తున్న వ్యక్తికి ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇంటికే పరిమితమై కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా ఆ కుటుంబానికి 15వేల రూపాయలు అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అదే స్ఫూర్తితో వాసుదేవ రెడ్డి 5 వేలు ఆర్థిక సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తి పదివేల రూపాయలు రుణం అడగగా ఆయనకు సొంత డబ్బులతో రుణం మంజూరు చేస్తాం అని తెలిపారు. ఇస్లాంపురం మసీదు వెనుక నివసిస్తున్న ఓ మహిళకు కడుపులో గడ్డ కారణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ కు అయ్యే ఖర్చును పూర్తిగా భరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ మునీర్, ఎమ్మెల్సీ సోదరుడు ఆర్ ప్రసాద్, వార్డు మైనారిటీ నాయకులు ఇదిరీస్, అబ్దుల్ రసూల్, ఉస్మాన్, ఖాజా, సెల్ పాయింట్ కరీం, రాజా, ఫరూక్, టిప్పు ఖాన్, లిబర్టీ గైబుసా, ఖదీర్, అంజాద్, జుబేర్, పాలగిరి అహ్మద్, ఖాజా హుస్సేన్, నాగేంద్ర, ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## చేతుల శుభ్రత...ఆరోగ్యానికి భద్రత

మైదుకూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎలాంటి వ్యాధులు దరిచేరవని మండల ఆరోగ్య విస్తరణ అదికారులు మాచనూరు రాఘవయ్య, బి. నాగభూషణం పేర్కొన్నారు. శనివారం ఖాజీపేట మండలంలోని నాగసానిపల్లె సచివాలయం పరిధిలో కొత్త పుల్లూరు గ్రామంలో అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం సంద ర్భంగా కొత్త పుల్లూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులకు హ్యాండ్ వాష్ ను గురించి వివరంగా వారు తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూ రు రాఘవయ్య, బి.నాగభూషణం, ఆశానోడల్ అధికారి అరుణకుమారి వాల్త్ అసి స్టెంట్ డి. వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు ప్రతాప్, రమేష్, యంఎల్ హెచ్ పి సునీ లా, ఏఎన్ యం రాధ, ఆశా కార్యకర్త పద్మావతీ, అంగన్వాడీ కొండమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతులు శుభ్రంతోనే అంటువ్యాధులు దూరం

– డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి




మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి.

బద్వేలు రూరల్, అక్టోబరు 15 ప్రభాతవార్త :

పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడంతో పాటు చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా అంటువ్యాధులు దూరమవుతాయని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే (చేతుల పరిశుభ్రత దినోత్సవం) కార్యక్రమంలో భాగంగా తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా చేతులను శుభ్రం చేసుకోవడం ద్వారా అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. ముఖ్యంగా భోజన సమయంలో తరుచుగా చేతులను శుభ్రం చేసుకోవడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని పేర్కొన్నారు. . ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూ ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం

కడప వైవీయూ అక్టోబర్ 15, ప్రభాతవార్త



యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ - 8 వలంటీర్లు, రసాయన శాస్త్ర శాఖ విద్యార్థులు శనివారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో శ్రమ దానం నిర్వహించారు. ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రా మ్ ఆఫీసర్ డాక్టర్ బస్సు గోవర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో ఏపీజే అబ్దుల్ కలాం భవన్ చుట్టూ ఉన్న, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా మార్చారు. ఈ సంద ర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు విద్యార్థులు అందరం పాటుపడ దాం అంటూ వైవియు ఎన్. ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ మధుసూదన్ రెడ్డి సూచించారు.

## కూచిపూడి నృత్యానికి ప్రపంచస్థాయిని కల్పించిన చినసత్యం

కడప వైవీయూ అక్టోబర్ 15, ప్రభాతవార్త



కూచిపూడి నృత్యానికి ప్రపంచ స్థాయిని కల్పించిన నాట్యాచార్యులు డా?.వెంపటి చినసత్యం అని యోగి వేమన విశ్వవిద్యాలయం లలితకళల విభాగాధిపతి డా. మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. లలితకళల విభాగం కూచిపూడి నృత్యం అధ్యాపకులు, విద్యార్థులు స్థానిక శ్రీహరి డిగ్రీ కళాశాలలో శనివారం సాయంత్రం ప్రపంచ కూచిపూడి నృత్య దినోత్సవ సందర్భంగా ప్రసిద్ధ కూచిపూడి నాట్యాచార్య డా.. వెంపటి చినసత్యం జయంతిని ఘనంగా నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కూచిపూడి నాట్యానికి చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా లలితకళల విభాగాధిపతి డా.మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వెంపటి చినసత్యం భారతదేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ కూచిపూడిని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి, ప్రచారం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. కార్యక్రమంలో కర్నాటక సంగీతం అధ్యా పకులు జి.వెంకటేశ్వర్లు, కీబోర్డు అధ్యాపకులు సుబ్బరాయుడు, కర్నాటకసంగీతం, కూచి పూడినృత్యం, కీబోర్డు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు వేగవంతంగా సేవలు అందించండి : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రాంతీయ రవాణా శాఖ(ఆర్టీఓ) కార్యాలయంలో ప్రజలకు వేగవంతంగా సేవలందించాలని ఎలాంటి అవినీతికి పాల్పడవద్దని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన గోపురం పంచాయతీ పరిధిలో ఉండే ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ప్రాంతీయ రవాణా శాఖ అధికారి సుశీల వారి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఏ ప్రభుత్వ శాఖలోనూ ప్రజలకు అసౌక ర్యం కలిగించే వ్యవహరించవద్దని ఎలాంటి అవినీతికి తావివ్వొద్దని ఆయన సూచిం చారు. ముఖ్యంగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రవాణా శాఖకు ఎంతో ప్రాధా న్యత ఉందన్నారు రెండవ బాంబేగా పేరుపొందిన ప్రముఖ వాణిజ్య కేంద్రమైన ప్రొద్దుటూరు పట్టణంలో రవాణాకు సంబంధించిన అనేక వాహనాలు ఉన్న సంగతి తెలిసిందే అన్నారు. అందుకే ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ఉండాల్సిన రవాణా శాఖ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో రవాణాశాఖ ప్రాంతీయ కార్యాలయ సిబ్బంది వైసిపి నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## అక్రమ, అవినీతి సంపాదనపై సిబిఐ విచారణకు సిద్ధమా? : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 15, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అక్రమ అవినీతి సంపాదన అరాచకాలు దౌర్జన్యాలపై స్వయంగా తానే సిబిఐ విచారణ కోరేందుకు సిద్ధమని రాష్ట్ర టిడిపి నాయకులు లోకేష్ అచ్చం నాయుడు తమ అవినీతి అక్రమ సంపాదన దౌర్జన్యాలపై విచారణ కోరేందుకు సిద్ధమా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర టిడిపి నాయకులు లోకేష్ అచ్చం నాయుడు తనపై చేసిన ఆరోపణలకు స్పందించారు. ప్రొద్దుటూరులో జగన్‌కోడ్ పాలన ఎమ్మెల్యే రాచమల్లు అమలు చేస్తున్నారని, జగన్ అన్నతో అక్రమ అవినీతి సంపాదన అరాచకాలు సృష్టిస్తున్నారని చేసిన అసత్య ఆరోపణలను ఖండించారు. తన రాజకీయ జీవితం ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎక్కడైనా దౌర్జ న్యాలు అవినీతి అక్రమాలు హింసను ప్రేరేపించడం కానీ నిరూపించగలరా అని ప్రశ్నించారు. సిబిఐ అధికారులతో కలిసి అవకాశం తీసుకొని మీడియా ద్వారా మీకు తెలియజేస్తానని సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. సమావేశంలో మం డల అధ్యక్షులు శేఖర్ యాదవ్ వైసీపీ నాయకులు నాగశేషారెడ్డి మురళీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## 20 మద్యం బాటిళ్లు స్వాధీనం...వ్యక్తి అరెస్ట్

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాయచోటి – వేంపల్లె ప్రధాన రహదారిలోని మర్రిచెట్టు వద్ద ఓ వ్యక్తి మద్యం బాటిళ్లను విక్రయిస్తుండగా పోలీసులకు అందిన సమాచారం మేరకు నిఘా ఉంచి 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గోపినాయక్, పోలీసులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎస్ఆర్‌హెచ్ఆర్‌సి ప్రతిభా పురస్కారాలు



బద్వేలు, అక్టోబరు 15

ప్రభాతవార్త :

భారతరత్న మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఎస్ఆర్‌హెచ్ఆర్‌సి ఆధ్వర్యంలో రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా బద్వేలు తాలూకా స్థాయి 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరిగింది. తాలూకా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 13 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను కెఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తా ప్రకాష్ రెడ్డి, రాచపూడి కళాశాల ఏవో సాయి కృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కెఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాల నిర్వాహకులు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించినపుడే తమ లక్ష్యాలను నెరవేర్చుకోవడంతో పాటు పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చినవారవుతారన్నారు. ఎన ఆర్‌హెచ్ఆర్‌సి నిర్వాహకులు గంటా రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసు నుండే కష్టపడి చదివి పరీక్ష సమయాలలో ఏకాగ్రతతో మనోధైర్యంగా పరీక్షలు వ్రాయడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలరని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ మున్సిపల్ ఛైర్మెన్ డా॥ మునెయ్య, రాచపూడి నాగభూషణం కళాశాల ప్రిన్సిపాల్ చిన్న సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ చలపతి, రచయిత ఉదగిరి శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి కృషితోనే విజయం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సంస్థ అధినేత శ్రీనివాసులుతో పాటు ఎన్ఆర్‌హెచ్ఆర్‌సి సభ్యులు వెంకటేష్, వసీం, వంశీ, గోపినాథ్, అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఆర్డీవో

### ఆర్డీవోకు ఘన స్వాగతం పలికిన కమిటీ సభ్యులు



ఆర్డీవోకు శ్రీవారి ప్రసాదాలు అందజేస్తున్న ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వెంకటరామిరెడ్డి.

బద్వేలు అర్బన్, అక్టోబరు 15

ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారిని శనివారం ఆర్డీవో ఆకుల వెంకట రమణ దర్శించుకున్నారు. వారికి దేవాదాయ శాఖ ఈవో రమేష్, ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరమణ, కమిటీ మెంబర్ వెంకట రమణతో పాటు పలువురు ఆలయ మర్యాదలతో ప్రత్యేక బ్యాండు మేళాలతో స్వామివారి సన్నిధికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఆర్డీవోకు ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువా, పూలమాలలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆకుల వెంకటరమణ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మాణం చేపట్టిన శ్రీవారిని భక్తాదులందరూ దర్శించుకొని సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.

**వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం :** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం దేవాదాయ శాఖ మరియు ట్రస్ట్ బోర్డు కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం వేద పండితులు రమేష్ శర్మ, సత్యనారాయణ శర్మ మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తాదులందరూ స్వామివారిని దర్శించుకొని కాయా, కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం భక్తాదులందరికీ ప్రత్యేక అన్న ప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాజు, సాంబయ్య మరియు జయరామిరెడ్డితో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆలనా పాలన విస్మరిస్తే ఆస్తులు కూడ వెనక్కు తీసుకోవచ్చు

### సీనియర్ సివిల్ జడ్జి ఎన్.సరస్వతి



మిట్టమీదపల్లెలో న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఎన్.సరస్వతి

రాజంపేట అర్బన్, అక్టోబరు 15 ప్రభాతవార్త

పిల్లలు తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులను మాత్రమే చూడకూడదని వారి బాగోగులు కూడ బాధ్యత అని మరచిపోకూడదని అలా చేస్తే వారసులకు ఇచ్చిన ఆస్తిని తిరిగి తీసుకోవచ్చునని చట్టం చెబుతోందని సీనియర్ సివిల్ జడ్జి ఎన్.సరస్వతి పేర్కొన్నారు. శనివారం మిట్టమీదపల్లె గ్రామంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రుల సంక్షేమం చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. న్యాయవాది శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రోనోట్ కాలపరిమితి 3 సంవత్సరాలని పేర్కొన్నారు. ఖాళీ ప్రోనోట్‌ల మీద సంతకం పెట్టకూడదన్నారు. మరో న్యాయవాది సురేంద్ర మాట్లాడుతూ ఖాళీ చెక్కులు ఇవ్వరాదని సూచించారు. మరో న్యాయవాది నాగేశ్వర్‌చౌదరి ఇన్సూరెన్స్ చట్టం గురించి వివరించారు. అలాగే సబ్‌జైలు ఆవరణంలో జూనియర్ సివిల్‌జడ్జి ఎం.సంధ్యారాణి న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించి చట్టాల గురించి ఖైదీలకు వివరించారు.

## కులమతాలకు అతీతం బిజెపి

### రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ నేత సాయిలోకేష్



బిజెపి మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షబ్బీర్‌ను సన్మానిస్తున్న సాయిలోకేష్

రాజంపేట అర్బన్, అక్టోబరు 15

ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ కులమతాలకు అతీతకమని, సిద్ధాంతపరమైన విధానాలనే అవలంభిస్తుందని ఆపార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ నేత సాయిలోకేష్ పేర్కొన్నారు. శనివారం తన నివాసంలో బిజెపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించిన నందలూరుకు చెందిన షబ్బీర్‌అహ్మద్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిలో మైనార్టీలకు పెద్దపీట వేస్తామన్నారు. రాష్ట్రంలో తమ పార్టీకి చట్టసభల్లో సరైన ప్రాతినిథ్యం లేకపోయినా వేల కోట్ల రూపాయల నిధులను రాష్ట్రానికి మోడి ప్రభుత్వం కేటాయిస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. దేశంలోనే మొదటిది ప్రపంచంలోనే రెండో ఐకానిక్ బ్రిడ్జిని కృష్ణానదిపై సోమశిలకు సమీపంలో నిర్మించడం గుర్తు చేశారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. నందలూరు, ఓబులవారిపల్లెల్లో నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్ రైళ్లను కేంద్ర రైల్వేమంత్రితో మాట్లాడి కేవలం 12 రోజుల వ్యవధిలో రైళ్ల స్టాపింగ్ పునరుద్ధరించామన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వై.సురేష్‌రాజు, మహిళా మోర్చ జిల్లా నాయకురాలు సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు అబ్దుల్‌కలాం : హెచ్‌ఎం క్రిష్ణమూర్తి



చిట్వేలి, అక్టోబరు 15 ప్రభాతవార్త

అణు శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఎపిజె అబ్దుల్ కలాం అందరికి ఆదర్శనీయులని ప్రధానోపాధ్యాయులు క్రిష్ణమూర్తి అన్నారు. అబ్దుల్‌కలాం 91వ జయంతి వేడుకలను శనివారం చిట్వేలి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అబ్దుల్‌కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలని ఉన్నత శిఖరాలకు చేరాలని పిలుపునిచ్చారు. 'కలలు కనాలి – వాటిని నిజం చేసుకోవాలి' అన్న అబ్దుల్‌కలాం మాటలను విద్యార్థులు తమ మనసుల్లో నింపుకొని బంగారు భవిష్యత్తును పొందాలని ఎన్‌సిసి అధికారి పసుపుల రాజశేఖర్ అన్నారు. తదుపరి ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు చేతులు తరచూ శుభ్రపరుచుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు డేవిడ్, ఉపాధ్యాయులు దుగ్గరాజు, లక్ష్మీనారాయణ, చిన్నబాబు కిరణ్‌కుమార్‌రాజు, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవారికి విశేష పూజలు



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు.

బద్వేలు అర్బన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభిషేకం ఉభయదాతలుగా పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మీ, పత్తి కృష్ణ కుమార్, సతీమణి పుష్పలత, కొణతాలపల్లె శ్రీనివాసులు, సతీమణి లక్ష్మి, జింకా వెంకటయ్య, సతీమణి ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## 18న ఎస్‌బివిఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో జాబ్ మేళ



బద్వేలు అర్బన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :

పట్టణంలోని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ మరియు పీజీ కళాశాల నందు ఈ నెల 18వ తారీఖున మంగళవారం విద్యార్థినులకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ మెగా జాబ్ మేళాలో క్యాడ్బరీ, అనుబంధ సంస్థలు ఈ మేళా నందు పాల్గొను విద్యార్థినులు 10, ఇంటర్, ట్రిబుల్ ఐటీ, డిగ్రీ చదివి 18 నుండి 21 సంవత్సరాలు వయసు కలిగి ఉండాలన్నారు. జీతం సంవత్సరానికి 2 లక్షల రూపాయలు, అదనపు సౌకర్యం కూడా ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన ఉద్యోగార్థులు తమ వెంట విద్యార్హత సర్టిఫికెట్లు, 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, రెజ్యూమ్ తీసుకురావాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి మరియు కళాశాల యాజమాన్యం తెలిపారు.

## పేద ప్రజల అభ్యున్నతే ముఖ్యమంత్రి ధ్యేయం : ఎమ్మెల్యే

బద్వేలు అర్బన్, అక్టోబరు 15 ప్రభాతవార్త :

పేద ప్రజల అభ్యున్నతి కొరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, జగనన్న పథకాలే ప్రజలకు అండగా ఉంటాయని, ప్రజలలో సంతోషం చూడాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం అని గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు చెన్నంపల్లె సచివాలయం వద్ద నుండి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా॥ సుధ ఇంటింటికీ తిరుగుతూ అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సాగిన కార్యక్రమంలో అర్హత ఉన్న వారందరికీ త్వరలోనే ప్రభుత్వ పథకాలు అందించాలంటూ వాలంటీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకటకృష్ణా రెడ్డి, డిఈ సుమన్ రెడ్డి, మేనేజర్ మునికుమార్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, 27వ వార్డు కౌన్సిలర్ శీలి రమాదేవి, 28వ వార్డు కౌన్సిలర్ చింతలపల్లె లక్షుమ్మ, బంగారు శీనయ్య, యద్దారెడ్డి, పుత్తా శ్రీరాములు, పంగా చెన్నకృష్ణా రెడ్డి, వాకమళ్ళ రంగారెడ్డి, వాకమళ్ళ నారాయణరెడ్డి, తిరుపతి రెడ్డి, పెంచలయ్య, భీమా, వీరనారాయణ రెడ్డి, ఓబులేసు, సుబ్బరాయుడు, చెన్నయ్య, చిన్నోడు, ఐసిడిసి సూపర్‌వైజర్లు, మెప్మా సిబ్బంది, అగ్రికల్చర్, సచివాలయ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, విద్యుత్ శాఖ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం

అట్లూరు, అక్టోబరు 15 ప్రభాతవార్త :

మండలంలోని లింగాలకుంట గ్రామానికి చెందిన పేరూరు మధు భారతి (21) కడపలోని మేనత్త ఇంటికి వెళ్ళి 13వ తారీఖు సాయంత్రం కడప బస్సు ఎక్కింది. అయితే బంధువుల ఇంటికి వెళ్ళలేదు. సొంత ఊరు లింగాలకుంటకు రాలేదు, అటు మేనత్త ఇంటికి వెళ్ళక పోవడంతో రెండు రోజులుగా బంధువుల ఇళ్ళల్లో విచారించగా మా ఇళ్ళకు రాలేదని బంధువులు తెలపడంతో ఫలితం లేక తల్లి పేరూరు గోపాలమ్మ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగ చిరంజీవికి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై తల్లి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థులు అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకోవాలి : న్యాయమూర్తి కె.లత



నందలూరు, అక్టోబరు 15

ప్రభాతవార్త

ప్రపంచ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్ కం జూనియర్ సివిల్ జడ్జి కె.లత నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఇందులో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం ప్రతి యేడాది డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం జయంతి రోజు అక్టోబరు 15న నిర్వహించబడుతుందన్నారు. అబ్దుల్‌కలాం భారత 11వ రాష్ట్రపతిగా, క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి ఎంతో సేవ చేశారని ఆయనకి భారతదేశపు మిసైల్‌మ్యాన్ బిరుదు కూడ అందుకొన్నారని అన్నారు. వాతావరణంలో ఉంటూ సేఫ్‌హ్యాండ్స్‌లో ఉండాలని బాల్యం నుంచే క్రమశిక్షణ, సంస్కారం అలవరుచుకొంటే ఉన్నతమైన జీవితం లభిస్తుందన్నారు. న్యాయమూర్తి స్వయంగా భోజనం వడ్డించి పిల్లలను ఉత్సాహపరిచారు. నవంబరు 12న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించి పాఠశాల నుండి బస్టాండు కూడలివరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైనుద్దీన్, పుల్లంపేట ఎస్ఐ సుబ్బారెడ్డి, స్కూలు ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, రౌఫ్‌బాషా, వెంకటేశ్వర్లు, లాయర్లు హెచ్.ఆనంద్ కుమార్, మహ్మద్‌అలీ, సుబ్బరామయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రపంచ హ్యాండ్ వాస్ దినోత్సవం



చిన్నమండెం, అక్టోబర్ 15ప్రభాతవార్త:

స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం ప్రపంచ హ్యాండ్ వాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాను భయభ్రాంతులు చేసిన మరణానికి కారణమైన కరోనా వైరస్‌ను సైతం మట్టుపెట్టె ఏకైక అస్త్రం చేతి శుభ్రత కార్యక్రమమన్నారు. అరచేతిని సబ్బు, హ్యాండ్ వాష్ జెల్, శానిటైజర్‌ను వాడడం ద్వారా దాదాపు 600 జబ్బులకు కారణమైన సూక్ష్మజీవులను హతమార్చరని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం..

దువ్వూరు, అక్టోబరు 15, ప్రభాతవార్త:



ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కాని కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం చేసుకోవాలని మైదుకూరు జూనియర్ సివిల్ జడ్జీ ఖాజా మొహిద్దీన్ అన్నారు. శనివారం దువ్వూరులోని కల్యాణ మండపంలో మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇందులో సివిల్ జడ్జీ మాట్లాడుతూ నవంబరు 12న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని, రాజీ అయ్యే సివిల్, క్రిమినల్, కుటుంబ కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. లోక్ అదాలత్‌లో ఇచ్చే తీర్పు కోర్టు తీర్పుతో సమానమన్నారు దీని ద్వారా త్వరగా కేసులు పరిష్కారం అవుతాయన్నారు.కార్యక్రమంలో సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై కేసీ రాజు, న్యాయవాదులు శివరామకృష్ణ, షేక్ ఇమాంబాషా, చారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భర్తను భార్యవద్దకు చేర్చిన పోలీసులు



రామాపురం.అక్టోబర్ 15 ప్రభాతవార్త

2020 జనవరి 25వ తేదీన తన భర్త తప్పిపోయిన భర్తను భార్య వద్దకు రామాపురం పోలీస్‌లు ఎట్టికేలకు భార్య పటిక హరిత వద్దకు చేర్చారు. వివరాలు 2020 జనవరి 25వ తేదీన హసనాపురం పంచాయతీ పప్పిరెడ్డి గారిపల్లెకు చెందిన హరిత తన భర్త పటిక ఆంజనేయులు కనిపించలేదని రామాపురం పోలీస్‌లకు పిర్యాదు చేశారు. ఆమేరకు పోలీస్‌లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జయరాములు తెలపారు. ఆంజనేయులు తిరుపతిలో ఉన్నట్లు సమాచారం తెలుసుకున్న పోలీస్‌లు తిరుపతికి వెళ్లి మేస్త్రీ పని చేస్తున్న ఆంజనేయులును రామపురం పోలీస్ స్టేషన్‌కు శనివారం తరలించారు. అనంతరం భార్యకు అప్పగించారు.

## 18, 19 తేదీలలో నీలకంఠ్రావుపేటలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్

రామాపురం.అక్టోబర్ 15 ప్రభాతవార్త

నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు అండర్ 14, అండర్ 17 బాలురు, బాలికలు, క్రీడాకారుల ఎంపికలు, 18, 19 తేదీలలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తారని ఎంఈవో రామక్రిష్ణుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఖోఖో, వాలీబాల్, కబడ్డి, త్రోబాల్, అథెలెటిక్స్, బ్యాంట్‌మెంటన్, యోగా క్రీడలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్ సుజాతమ్మ, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నరేంద్ర కుమార్ రెడ్డి, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

## పర్యాటకుల విడిదికి కావాలసిన స్థల పరిశీలన

### అన్నమయ్య జిల్లా పర్యాటక అధికారి నగభూషణం



స్థలాన్ని పరిశీలిస్తున్న నాగభూషణం

రామాపురం,అక్టోబర్ 15 ప్రభాతవార్త

పర్యాటకులకు స్థల సేకరణకు భూమిని పరిశీలిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం అన్నారు. మండలంలోని బండపల్లె పంచాయతలోనే సర్వేనంబర్ 1267–1 నందు 1.56 సెంట్లు, 1267–2 నందు 11.62 సెంట్లును ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ టూరిజం ప్రయాణికులు విశ్రాంతి తీసుకొనుటకు కనీసం 3 ఎకరాలు స్థలం సేకరణ కావాలన్నారు. ఈ విషయంపై ఆయన జిల్లా అధికారలకు నివేదికలు అందజేస్తామన్నారు. ఆయన వెంట మండల సర్వేయర్ నాగలక్ష్మీ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు హస్టల్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపండి



రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా సంక్షేమశాఖాధికారి

గాలివీడు.అక్టోబర్ 15 ప్రభాతవార్త

నాడు నేడు హాస్టల్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నమయ్య జిల్లా సంక్షేమ శాఖ అధికారి డిఎస్‌డబ్ల్యుఓఈఓ జాకీర్ హుస్సేన్ వార్డెన్‌లకు సూచించారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం మెనూ సరిగ్గా అమలు చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బాగా కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గాలివీడు వార్డెన్ రవీంద్రనాయక్, నూలివీడు వార్డెన్ రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గన్‌మెన్ పుష్పరాజ్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

- అవినీతికి పాల్పడి అక్రమంగా వాహనం కొన్నట్లు వెల్లడి
- పూర్తి స్థాయిలో విచారణకు డీఎస్పీ స్థాయి అధికారిని నియమించిన జిల్లా ఎస్పీ

కడప క్రైం, అక్టోబరు 15, ప్రభాతవార్త:

అవినీతి పాల్పడి అక్రమంగా వాహనం కొన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో ఏఆర్ విభాగంలో గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న టి.పుష్పరాజ్(ఏఆర్‌హెచ్‌సీ 216)ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా వాహనం కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందని ఎస్పీ తెలిపారు. గన్‌మెన్ పుష్పరాజ్‌పై వచ్చిన అవినీతి, అక్రమంగా వాహన కొనుగోలు ఆరోపణలను పూర్తి స్థాయిలో విచారించేందుకు డీఎస్పీ స్థాయి అధికారిని నియమించినట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

## పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని ఎస్పీ భరోసా



కడప క్రైం, అక్టోబరు 15, ప్రభాతవార్త:

పోలీసు శాఖకు వెల కట్టలేని సేవలందించి మరణించిన వారికి జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ భరోసా ఇచ్చారు. ఆర్.కె.వ్యాలీ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జి.వెంకట శివ(పీసీ 2860) సతీమని లక్ష్మీ ప్రసన్నకు కార్పస్ నిధి నుంచి మంజూరైన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన అందజేశారు. పోలీసు సంక్షేమంలో భాగంగా ఈ మొత్తాన్ని అందించామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆమె కుటుంబ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో డీపీవో జూనియర్ అసిస్టెంట్ రాజేశ్వరి పాల్గొన్నారు.

## ఇష్టంతో కష్టపడి చదవాలి : ఎంఈఓ




బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 15

ప్రభాతవార్త :

మండలంలోని నందిపల్లి సెయింట్ మేరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి ఎంఈవో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ఏర్పాటు చేయడం మండల విద్యార్థులకు గొప్ప అవకాశం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పునాది నుండే నాణ్యమైన విద్యను పొందడం విద్యార్థులకు వరం అన్నారు. అనంతరం జిల్లా డిప్యూటీ విద్యా శాఖాధికారి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోమన్ కేథలిక్ మిషన్ విద్యాసంస్థలు నడుపుతున్న మేత్రాసన గురువులు, తండ్రి గారైన శ్రీ గాలి బాలిరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులు అభ్యసిస్తున్నారన్నారు. పాఠశాల యాజమాన్యం, రాష్ట్ర సాంఘీక సంక్షేమ సంఘం ఛైర్మెన్ సునీల్ విద్యా శాఖ అధికారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి పుల్లయ్య, నాగిశెట్టిపల్లె సర్పంచ్ వాకమళ్ళ అనంత్ రెడ్డి, ఎంపిఎస్ఎస్ఎస్ బాలరాజు, పోరుమామిళ్ళ డీనర్ ఫాదర్ విజయ భాస్కర్, కడప మేత్రాసన కోశాధికారి దేవదాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఎంపిఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలశౌరి పాల్గొన్నారు.

## ఆరోగ్యమైన జీవితం మన చేతల్లోనే ఉంది



పరిశుభ్రతపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈవో రామక్రిష్ణుడు

రామాపురం.అక్టోబర్ 15

ప్రభాతవార్త

ఆరోగ్యమైన జీవితానికి మన చేతల్లోన ఏందని మండల విద్యాధికారి రామక్రిష్ణుడు అన్నారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో శనివారం గ్లోబల్ హ్యాండ్‌వాష్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యం 90 శాతం మన చేతలలోనే ఉందని అన్నారు. భోజనానికి ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని చేతి గోర్లను పెరగకుండా చూసుకోవాలన్నారు. చేతి గోర్లల్లో చేరే మట్టివల్ల క్రిములు మన శరీరంలోని చేరి అనారోగ్యానికిక గురి చేస్తాయన్నారు. అనంతరం చేతులు శుభ్రం చేయడం పట్ల ప్రతి ఒక్క విద్యార్థి చేతులు ఎలా కడుక్కోవాలి అనే అంశంపై డెమో రూపంలో విద్యార్థులు చేత చేసి చూపించారు. ఈ కార్యక్రకమంలో పాఠశాల ప్రిన్సిపల్ పుష్పలత, ఉపాధ్యాయులు రమేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేఓఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థుల మోడల్ పర్లమెంట్



కడప, అక్టోబర్ 15 ప్రభాతవార్త :

కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులు మోడల్ పార్లమెంట్ సదస్సును నిర్వహించారు. స్పీకర్‌గా స్వర్ణ వ్యవహరించారు. ఆన్లైన్ క్లాస్ ల నిర్వహణ అనే అంశం పై ఈ సదస్సు నిర్వహించారు. కోవిడ్ టైం లో నిర్వహించిన ఆన్‌లైన్ క్లాసెస్ వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని విద్యాశాఖ మంత్రిగా వ్యవహరించిన తేజశ్రీ తెలిపారు. ప్రధాన మంత్రిగా వ్యవహరించిన దుర్గ హేమంత్ ఈ విషయాన్ని ధృవీకరించారు. అపోజిషన్ లీడర్స్ గా వ్యవహరించిన అశ్విని,షబానా,హైందవి,ఉదయ్ కిరణ్, ముజీబ్ లు మాట్లాడుతూ.. ఆన్లైన్ క్లాసెస్ ను ఇంకా ప్రణాళిక తో జరిపి మరికొన్ని విద్యార్థులకు చేరువ కాగలిగే యాప్(జూమ్, వెబెక్స్ లు కాక) లు రూపొందిస్తే బాగుంటుందని అన్నారు. ఇందులో ఆర్థిక మంత్రి గా సమీర్, హెూం మంత్రిగా సులేమాన్, ఉమెన్ ఎంపవర్మ్ మంత్రిగా షర్మిల, ఆరోగ్య శాఖ మంత్రిగా లావణ్యలు వ్యవహరించారు. విద్య వ్యవస్థలో ఇంకా విప్లవాత్మక మార్పులు రావాలని వారు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మకతను,వాగ్ధాటిని పెంపొందిస్తాయి అని కళాశాల ప్రిన్సిపల్ , అధ్యాపకులు లావణ్య, జ్యోతిర్మయి, శ్రావణ సంధ్య, హరిత, కృష్ణ, రమేష్ బాబు, రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యమానికి న్యాయ నిర్ణేతలుగా లావణ్య, జ్యోతిర్మయి, శ్రావణ సంధ్యలు వ్యవహరించారు.

## పంట నమోదును పరిశీలించిన కలెక్టర్



పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్

సంబేపల్లె.అక్టోబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని గున్నికుంట గ్రామం కత్తివాండ్లపల్లె సమీపంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వ్యవసాయ పంటల నమోదును శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ పి ఎస్ గిరీష పరిశీలించారు. పంట నమోదు వివరాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. కంది వేరుశనగ పటలే గాక ఇంకా ఏఏ పంటలు సాగు చేశారో రైతులను అడిగి తెలుసుకున్నారు. కంది పంట సాగులో అంతర్ పంటలు ఏమి వేయలేదని రైతులని అడగారు. పంటల సాగుకు విత్తనాలు ప్రభుత్వమే అందిస్తోందని కొనుగోలు కూడా ప్రభుత్వమే చేస్తుందన్నారు. అధికారులు పంట నమోదు చేసిన వివరాలను, రైతులు సాగు చేసిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు .ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ చేసుకుంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే పంట నష్టం పరిహారం, సబ్సిడీలు వర్తిస్తాయి అన్నారు. ఈ క్రాప్‌తో పాటు ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. కల్లాల్లో ఉన్న వేరుశనగ పంటను పరిశీలించారు. అనంతరం గురిగుంజకుంట గ్రామంలో దారి సమస్యను పరిశీలించారు. రైతులు ఒకరికొకరు సహకరించుకోవాలని వెనుక వైపు ఉండే పొలాల రైతులు పొలాల వద్దకు ఏ విధంగా వెళ్తారన్నారు. మోటకట్ల గ్రామం పొట్టిరెడ్డి గారి పల్లె తారు రోడ్డు సమస్యలపై గ్రామస్థులు పిర్యాదు చేశారు. దీంతో తహశీల్దార్ కు దారి సమస్యపై సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఎంపిడివో నరసింహులు, తహశీల్దార్ మహేశ్వరిభాయ్, వ్యవసాయ అధికారి వెంకటమోహన్, ఇంచార్జ్ ఎవో రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళల ఆరాధ్యదైవం ఆసరాపథకం : ఎమ్మెల్యే చింతల



చేయూత చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్న చింతల

పీలేరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

ఒంటరి మహిళలకు ఆసరాగా జగనన్న చేయూతను అందించడం ఒంటరి మహిళలకు ఓవరం లాంటిదని ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి అన్నారు. శనివారం వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్ ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ ఒంటరి మహిళలకు దిక్కులేని జీవితం గడపడాన్ని గమనించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వారికోసం ప్రత్యేకంగా వైఎస్ఆర్ చేయూత పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఒంటరి మహిళలకు 3795మందికి రూ.7.12కోట్లు చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వెలుగు ఏపిఎం లక్ష్మణరెడ్డి, కోఆర్డినేటర్‌రూతు, సర్పంచ్ డాక్టర్ అబీబ్‌బాషా, ఎంపిపి సతీష్‌రెడ్డి, వైఎస్ ఎంపిపి చలపతి, షామియానా షఫి, నారాయణరెడ్డి, జడ్పిటిసి రత్నశేఖర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ హరీష్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



బి.కొత్తకోట, అక్టోబర్ 15

ప్రభాతవార్త :

బి.కొత్తకోటలోని సత్యసాయిబాబా ఆలయంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక పాశంవీధిలో సత్యసాయిబాబా ఆలయాన్ని గతేడాది నిర్మించారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా సత్యసాయి సేవా సమితి బి.కొత్తకోట కన్వీనర్ శేఖరాచారి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేవారు. ఈ కార్యక్రమంలో సత్యసాయిబాబా సేవాసమితి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు శివకుమార్, ఆచార యూత్ కోఆర్డినేటర్ వెంకటేష్, సభ్యులు గౌరీశంకర్, చంద్ర, కరుణాకరాచారిలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రమేష్‌కుమార్ రెడ్డిని సన్మానించిన రజక సంఘం నాయకులు



రాయచోటి, అక్టోబర్ 15ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్ రెడ్డిని శనివారం అన్నమయ్య జిల్లా రజక సంఘం కన్వీనర్ జ్ఞానమూర్తి, రజక సంఘం నాయకులు రామ్మూర్తి శనివారం పూలమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు పార్టీకి రజకుల్లో చైతన్యం తెచ్చి తెలుగుదేశం పార్టీ గెలుపుకు పాటుపడాలని రమేష్‌కుమార్‌రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామేశ్వరంలో అక్రమ ఇసుక డంపింగ్ యాడ్ నామ మాత్రపు సీజ్

### సీజ్ చేసిన ఇసుక పక్కదారి



పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 15ప్రభాతవార్త:

మండలంలోని రామేశ్వరం గ్రామంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక డంపింగ్ యాడ్‌ను నిర్వహిస్తున్నారు. దాదాపు 3 టిప్పర్ల ఇసుకను నిల్వ ఉంచారు. డంపింగ్ యార్డు నందు నిల్వ ఉంచిన ఇసుకను తహశీల్దార్ సీజ్ చేశామని చెబుతున్న మాటలు నామమాత్రంగా ఉన్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. డంపింగ్ యార్డు నిర్వాకుడు రాత్రి సమయంలో బయటకు తరలిస్తున్న అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఈనెల 14వ తేదీన ఉదయం కూడా బయటకు ఒక టిప్పు తరలించారు. సీజ్ చేసిన ఇసుకపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుకను మాత్రమే పోరుమామిళ్ళ తహశీల్దార్ కార్యాలయంకు తరలించారు. మిగిలిన ఇసుకను తరలించడానికి వెనుక ఉన్న అంతర్యం ఏమిటని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.